Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మనసేత్రం
Follow
పేజీలు 10
సోమవారం, 5 మే, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## 16న అమెరికాకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత




హైదరాబాద్: ఈ నెల 16న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అమెరికాకు వెళ్లనున్నారు. తమ కుమారుని గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి కవిత దంపతులు హాజరుకానున్నారు. విదేశీ పర్యటనకు సీబీఐ కోర్టు అనుమతి ఇవ్వడంతో? ఆమె ఈ నెల 16 నుంచి 23 వరకు అమెరికాలో పర్యటించనున్నారు. తమ కుమారుడు ఆదిత్య గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో పాల్గొనున్నారు. ఈ నెల 16వ తేదీన అమెరికాకు బయలుదేరి.. ఆ కార్యక్రమం ముగిసిన తర్వాత ఈ నెల 23వ తేదీన తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు. ఈ విదేశీ పర్యటనకు అనుమతినిస్తూ.. ఢిల్లీలోని రౌజ్ ఎవెన్యూ సీబిఐ ప్రత్యేక కోర్టు అనుమతిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.

# ప్రధాని మోదీతో ఎయిర్ చీఫ్ భేటీ

**పాక్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో వాయుసేన సన్నద్ధతపై చర్చ**

**భారత నౌకలకు ప్రవేశం నిలిపివేసిన పాక్**

**పదోరోజు సరిహద్దుల వెంబడి కాల్పులకు దిగిన పాక్**





న్యూఢిల్లీ: పాకిస్తాన్‌తో యుద్ధమేఘాలు కమ్ముకున్న నేపథ్యంలో ప్రధాని మోదీ మరోసారి కీలక సమావేశం నిర్వహించారు. ఆదివారం ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో వాయుసేన అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్‌తో భేటీ అయ్యారు. పాక్‌తో పెరుగుతున్న ఉద్రిక్తతలు, ప్రస్తుత భద్రతా పరిస్థితిపై చర్చించినట్టు తెలుస్తున్నది. ప్రధానితో ఎయిర్ ఫోర్స్ చీఫ్ సమావేశానికి సంబంధించి అధికారికంగా సమాచారం వెల్లడి కాలేదు. ఏప్రిల్ 22న జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాం వద్ద పాక్ టెర్రరిస్టులు 26 మంది టూరిస్టులను పొట్టన పెట్టుకున్న తర్వాత పాకిస్తన్‌తో ఉద్రిక్తతలు పెరిగాయి.

2వ పేజీలో ⏭



# పోరుబాటకు సై

## సమస్యల పరిష్కారం కోసం జేఏసీ ప్రత్యక్ష కార్యాచరణ

**జూన్ 9న లక్ష మందితో చలో హైదరాబాద్**

**వర్క్ టు రూల్, పెన్ డౌన్, సామూహిక సెలవులతో సర్కారుపై ఒత్తిడి**

**సమస్యలు పరిష్కరించకుంటే జూన్ తర్వాత ప్రత్యక్ష ఆందోళన**

**ఉద్యోగ జేఏసీ నేతల హెచ్చరిక**

**హైదరాబాద్:** ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల జేఏసీ పోరుబాట పట్టింది. తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై 16 నెలలుగా చేసిన ఒత్తిడి ఫలించక పోవడం, ప్రభుత్వం నుంచి స్పష్టత కొరవడటంతో ప్రత్యక్ష కార్యాచరణకు నడుం బిగించింది. ఈ నెల 15వ తేదీ నుంచి ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని నిర్ణయించింది. దశల వారీగా నిరసనలు, ఆందోళనలు చేపట్టడమే కాకుండా జూన్ 9న హైదరాబాద్‌లో మహా ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఆ తర్వాత విడతల వారీగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు వర్క్ టు రూల్, పెన్ డౌన్, సామూహిక సెలవులు వంటి కార్యక్రమాలు చేపట్టాలని తీర్మానించింది. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, గెజిటెడ్ ఆఫీసర్లు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ సంఘాల ఉమ్మడి కార్యాచరణ సమితి రాష్ట్రస్థాయి సమావేశం ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. జేఏసీ ఏర్పాటు తర్వాత తొలిసారిగా జరిగిన ఈ సమావేశంలో 33 జిల్లాల జేఏసీ ప్రతినిధులు, సచివాలయ జేఏసీతో పాటు 206 అనుబంధ సంఘాల నేతలు పాల్గొని ఉద్యమ కార్యాచరణపై నిర్ణయం తీసుకున్నారు.

### ఉద్యోగ జేఏసీ ఉద్యమ కార్యాచరణ

- ఈ నెల 15 జిల్లా, రాజధానిలో మధ్యాహ్న భోజన సమయంలో నల్లబ్యాడ్జీలతో నిరసన ప్రదర్శనలు
- జూన్ 9న చలో హైదరాబాద్, భారీర్యాలీ, ఇందిరాపార్క్ వద్ద లక్ష మందితో మహాధర్నా
- పనివేళల్లో మాత్రమే పనిచేయడం (వర్క్ టు రూల్)
- ప్రభుత్వ కార్యాలయాల ముందు మానవహారాలు, సామూహిక భోజనాలు
- రాష్ట్రవ్యాప్తంగా పెన్‌డౌన్
- సామూహిక సెలవులు

### ఉద్యోగ జేఏసీ డిమాండ్స్

- యుద్ధప్రాతిపదికన పెండింగ్ బిల్లులను చెల్లించాలి
- పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలి
- ఉద్యోగుల హెల్త్ స్కీంను పూర్తిస్థాయిలో అమలుచేయాలి
- కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దుచేసి, పాత పింఛన్ విధానం అమలుచేయాలి
- 51% ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ ఇవ్వాలి
- స్థానిక ప్రాతిపదికన అదనపు పోస్టులను సృష్టించి జీవో-317ను అమలుచేయాలి
- అన్ని ప్రభుత్వ శాఖల్లో ప్రమోషన్ల కమిటీ (డీపీసీ)లను ఏర్పాటు చేసి, ప్రమోషన్లు కల్పించాలి
- బదిలీచేసిన వారిని పూర్వస్థానాలకు పంపాలి.
- 2025 మే, జూన్ మాసాల్లో సాధారణ బదిలీలను చేపట్టాలి

**క్షేత్రస్థాయి నుంచి షురూ..:** క్షేత్రస్థాయి నుంచి ఉద్యమాన్ని చేపట్టాలని నిర్ణ యం తీసుకున్న జేఏసీ..ఈనెల 15వ తేదీ నుంచి ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించనుంది. జిల్లాల వారీగా తేదీలు ఖరారు చేసుకుని ఆయా రోజుల్లో ఆందోళనలు నిర్వహిస్తారు. రాష్ట్ర స్థాయి నాయకులు వీటిల్లో పాల్గొంటారు. ఇవి పూర్తయిన తర్వాత కొత్త జిల్లా కేంద్రాల్లో ఉమ్మడి జిల్లా నేతలతో ఆందోళన కార్యక్రమాలు చేపడ తారు. ఇవి పూర్తయ్యాక జూన్ 9వ తేదీన హైదరాబాద్‌లో సుమారు 50 వేల మంది ఉద్యోగులతో మహా ధర్నా నిర్వహిస్తామని టీజేఏసీ ప్రకటించింది. ఉద్యమంలో భాగంగా వర్క్ టు రూల్ (పనివేళలో మాత్రమే విధులు), మండలాలు, తాలూకా, జిల్లా కేంద్రాల్లో మానవ హారాలు, ప్రభుత్వ కార్యా లయాల ముందు సామూహిక భోజనాలు, ఆ తర్వాత పెన్‌డౌన్ (హాజరు రిజిస్టర్‌లో సంతకం చేసి విధులకు గైర్హాజరు కావడం), అన్ని రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో వివిధ కేటగిరీల్లో పనిచేస్తున్న 13.31 లక్షల మంది ఉద్యోగులు ఒకరోజు సామూ హిక సెలవుకు దిగడం లాంటి కార్యక్రమాలు చేపడతారు. తమ సమస్యలకు సంబంధించి టీజేఏసీ 57 డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచింది. ఇందులో 45 డిమాండ్లు ఆర్థికేతరమైనవే. కేవలం 12 మాత్రమే ఆర్థికపరమైనవి. ఆర్థిక ఇబ్బందులున్నప్పుడు కనీసం ఆర్థికేతర అంశాలనైనా పరిశీలించి వాటిని పరిష్కరించకపోవడంతోనే ప్రత్యక్ష పోరాటానికి దిగుతున్నట్లు ఉద్యోగ జేఏసీ స్పష్టం చేసింది. ఈ సదస్సులో ఉద్యోగ - మిగతా 2వ పేజీలో

# జస్టిస్ ఎంజీ ప్రియదర్శిని కన్నుమూత

**కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న జడ్జి**

**నేడు జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో అంత్యక్రియలు**



**హైదరాబాద్/చందానగర్:** తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి మాటూరి గిరిజాప్రియదర్శిని (61) కన్నుమూశా రు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె హైదరాబాద్‌లో ఆదివారం ఉదయం 10 గంటలకు తుదిశ్వాస విడిచారు. సోమవారం మధ్యాహ్నం జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె హఠాన్మరణం పట్ల న్యాయవాద వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది. హైకోర్టు న్యాయమూర్తులు, న్యా యవాదులు, సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు. విశాఖకు చెందిన నాగరత్నం- మారుతి అప్పారావు గిరిజాప్రియదర్శిని తల్లిదం డ్రులు. మారుతి అప్పారావు తెలంగాణలో వాణిజ్య పన్నుల శాఖ అధికారిగా పనిచేశారు. నాగరత్నం గృహిణి. గిరిజాప్రియదర్శిని ఇంటర్ పూర్తి కాగానే కె.విజయ్‌కుమార్‌ను - మిగతా 2వ పేజీలో

# 'ఫీజు' రీయింబర్స్‌మెంట్ ఎప్పుడు చెల్లిస్తారు?

**బడా కాంట్రాక్టర్లకు వేల కోట్ల బిల్లులు.. విద్యార్థులకు ఇవ్వరా?**

**లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరం**

**ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కండ్లు తెరవాలి**

**మాజీ మంత్రి హరీశ్‌రావు ఫైర్**



**హైదరాబాద్, మే 4:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 17 నెలల్లో విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద కనీసం 17 పైసలు కూడా చెల్లించలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. బడా కాంట్రాక్టర్లకు వేలకోట్ల బిల్లులు చెల్లించిన ప్రభుత్వం.. విద్యార్థుల కోసం ఫీజు బకాయిలు ఎందుకివ్వడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి.. విద్యార్థుల పాలిట శాపంగా మారిందని ఆదివారం ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తంచేశారు. పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం ఈ పథకాన్ని కేసీఆర్ అమలు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తూట్లు పొడుస్తున్నదని నిప్పులు చెరిగారు. డిగ్రీ కాలేజీలకు రూ.800 కోట్ల రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో 6 లక్షల మంది విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఆందోళన - మిగతా 2వ పేజీలో

# ఎస్ఎల్‌బీసీ పనులపై కమిటీ నియమిస్తాం..

**నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**మిర్యాలగూడలో ఆయాశాఖలపై సమీక్షా సమావేశం**

**జన్మనిచ్చిన తాటిపాములను మరిచిపోను..**



**నల్లగొండ, మే 4:** బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరంపై దృష్టిపెట్టి తెలంగాణకు అన్యాయం చేసిందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పైసాకు పనికిరాదని, దీనిపై వెచ్చించిన రూ. 96 వేల కోట్లు బూడిదలో పోసిన పన్నీరైందని పేర్కొన్నారు. ఆదివారం ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇరిగేషన్, పౌరసరఫరాలశాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన - మిగతా 2వ పేజీలో

# మావోయిస్టులతో మాటల్లేవు...

**కేంద్ర మంత్రి బండి సంజయ్**



**కరీంనగర్:** మావోయిస్టులతో చర్చలు జరిపే ప్రసక్తే లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్. తుపాకీ వీడనంత వరకు మావోయిస్టులతో చర్చల ఊసే ఉండదు అని స్పష్టం చేశారు. మావోయిస్టులతో మాటల్లేవు... మాట్లాడుకోవడాల్లేవ్ అంటూ వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్‌లోని కొత్తపల్లిలో హనుమాన్ విగ్రహాన్ని కేంద్ర మంత్రి బండి - మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే

హైదరాబాద్
సోమవారం, 5 మే, 2025

# ప్రధాని మోదీతో ఎయిర్ చీఫ్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే గత మంగళవారం చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, త్రివిధ దళాధిపతులు, ఎన్ఎస్ఏ, రక్షణ మంత్రితో ప్రధాని కీలక సమావేశం నిర్వహించారు. పాక్ లోని టెర్రరిస్ట్ క్యాంపులపై దాడులకు సిద్ధం కావాలని, సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని ప్రధాని ప్రకటించారు. తర్వాత శనివారం నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె. త్రిపాఠి కూడా ప్రధానిని కలిసి అరేబియన్ సముద్రంలో ప్రస్తుత పరిస్థితులను వివరించారు. ఎప్పుడైనా, ఎక్కడైనా.. దాడులకు సిద్ధమని నేవీ కూడా ట్వీట్ చేసింది. ఈ నేపథ్యంలో ఆదివారం ఎయిర్ ఫోర్స్ చీఫ్ తోనూ ప్రధాని మరోసారి భేటీ కావడంతో వాయుసేన సన్నద్ధతపైనా కీలక చర్చ జరిగి ఉంటుందని భావిస్తున్నారు.

# మావోయిస్టులతో మాటల్లేవు...

(మొదటి పేజీ తరువాయి)

సంజయ్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ..'మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదు. తుపాకీ చేతపట్టి అమాయకులను పొట్టనపెట్టుకున్నోళ్లతో చర్చలు ఉండవ్. మావోయిస్టులను నిషేధించిందే కాంగ్రెస్. బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ సహా ఎంతో మంది నాయకులను మందుపాతరలు పెట్టి చంపినోళ్లు నక్సల్స్. అమాయక గిరిజనులను ఇన్ ఫార్మర్ల నెపంతో అన్యాయంగా కాల్చి చంపి ఎన్నో కుటుంబాలకు మానసిక క్షోభ మిగిల్చినోళ్లు మావోయిస్టులు. తుపాకీ వీడనంత వరకు మావోయిస్టులతో చర్చల ఊసే ఉండదు కేంద్ర కులగణన నిర్ణయం చారిత్రాత్మకం. ఇది కాంగ్రెస్ విజయమని చెప్పడం విడ్డూరం. కాంగ్రెస్ కులగణన సర్వేకు, మోదీ కులగణను పొంతనే ఉండదు. కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది. బీసీల జనాభాను తగ్గించి చూపారు. కాంగ్రెస్ మాయమాటలను జనం నమ్మడం లేదు. ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యాన్ని పక్కదోవ పట్టించేందుకే కాంగ్రెస్ డ్రామాలాడుతోంది. పాస్ పోర్టు లేని విదేశీయులను గుర్తించి పంపిస్తున్నాం. రోహింగ్యాలపై కాంగ్రెస్ వైఖరి ఏమిటో చెప్పాలి. శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చినా చర్యలెందుకు తీసుకోవడం లేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే. ఆ రెండు పార్టీలు సిగ్గు లేకుండా మావోయిస్టులతో చర్చలు జరపాలని పోటీలు పడుతున్నారు' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# 'ఫీజు' రీయింబర్స్‌మెంట్ ఎప్పుడు చెల్లిస్తారు?

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తంచేశారు. 'విద్యార్థులే పరీక్షలు పెట్టాలని వేడుకునే దుస్థితి నెలకొనడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం కాదా? ఏప్రిల్‌లో జరగాల్సిన పరీక్షలను శాతవాహన, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ సహా కొన్ని యూనివర్సిటీల పరిధిలో ఇప్పటికీ నిర్వహించకపోవడం సర్కారు చేతగానితనానికి నిదర్శనం కాదా?' అని ప్రశ్నించారు. సకాలంలో పరీక్షలు పెట్టకపోవడంతో డిగ్రీ ఫైనలియర్ విద్యార్థులు లా, పీజీ సెట్లు, ఇతర పోటీ పరీక్షలు రాసే అవకాశం కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు.

### మొద్దునిద్ర నటిస్తున్న సర్కారు

ప్రైవేట్ డిగ్రీ కాలేజీల యాజమాన్యాలు పరీక్షలను పక్కనబెట్టి నిరసనలకు దిగుతుంటే ప్రభుత్వం మాత్రం మొద్దునిద్ర నటిస్తున్నదని ధ్వజమెత్తారు. కాలేజీల యాజమాన్యాలు అప్పుల ఊబిలో కూరుకుపోయి సిబ్బందికి జీతాలివ్వలేని దారుణ పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. అద్దెలు, అప్పులభారం భరించలేక కొన్ని కాలేజీలు అడ్మిషన్లనే నిలిపివేశాయని, మరికొన్ని తాళాలు వేసి సెలవులు ప్రకటించాయని తెలిపారు. ఇంత జరుగుతున్నా ముఖ్యమంత్రి, మంత్రులు ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రతి విద్యార్థికి రూ.5 లక్షల చొప్పున విద్యాభరోసా కార్డులు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీకి అతీగతీలేకుండా పోయిందని హరీశ్‌రావు విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా కండ్లు తెరిచి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# జస్టిస్ ఎంజీ ప్రియదర్శిని కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమారులు నిఖిల్, అఖిల్. వివాహం తర్వాత కూడా ఆమె చదువును కొనసాగించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి సోషియాలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పొలిటికల్ సైన్స్‌లో పీజీ పూర్తి చేశారు. విశాఖపట్నం ఎన్‌బీఎం న్యాయ కళాశాల నుంచి ఎల్ఎల్‌బీ, ఆంధ్ర వర్సిటీ నుంచి ఎల్ఎల్ఎం పూర్తి చేశారు. ఎల్ఎల్ఎంలో అత్యధిక మార్కులతో తొలి స్థానం సాధించారు. 1995లో ఏపీ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. పి.ఉమాబాల వద్ద జూనియర్‌గా ప్రాక్టీస్ ప్రారంభించారు. సివిల్, క్రిమినల్, లేబర్, కుటుంబ సంబంధిత కేసుల్లో వాదనలు వినిపించారు.

**ఏసీజే నివాళులు:** జస్టిస్ గిరిజా ప్రియదర్శి మృతికి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్ సంతాపం ప్రకటించారు. ఆమె భౌతికకాయానికి నివాళులు అర్పించారు. ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, తెలంగాణ జడ్జెస్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.ప్రభాకర్‌రావు, ప్రధాన కార్యదర్శి కె.మురళీమోహన్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. న్యాయమూర్తిగా ఆమె చేసిన కృషిని కొనియాడారు.

# 'కవితకు తెలియకుండానే మనసులో మాట బయటకు వచ్చింది'



**హైదరాబాద్:** తెలంగాణ ప్రజలను మోసం చేయడానికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సామాజిక తెలంగాణ అంటూ కొత్త రాగం తీసుకుందని ధ్వజమెత్తారు సీనియర్ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి. ఈ మేరకు ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. అధికారం పోయిన తర్వాత చాలా పెద్ద పెద్ద మాటలు కవిత మాట్లాడుతుంది. ఇవన్నీ అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకులేవా?, మీ తండ్రి సీఎంగా ఉన్నప్పుడు సామాజిక తెలంగాణ గుర్తుకు రాలేదా?, అధికారం పోగానే సామాజిక తెలంగాణ గుర్తుకు వచ్చిందా?' అంటూ మండిపడ్డారు జగ్గారెడ్డి. రాహుల్ గాంధీ నాయకత్వంలో, సీఎం రేవంత్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాజిక ప్రజా పరిపాలన కొనసాగుతుందని, తెలంగాణలో గొంతు విప్పి మాట్లాడే స్వేచ్ఛను తెలంగాణ ప్రభుత్వమే ఇచ్చిందన్నారు. ఆ స్వేచ్ఛలోనే కవిత గొంతు కూడా మాట్లాడుతుందన్నారు. కొత్త కొత్త రాగాలు ఎంచుకుని, నటించడం కవిత కుటుంబానికే సాధ్యమని, కేసీఆర్ ది నటనతో కూడిన పాలన అని, కాంగ్రెస్ ప్రభుత్వంది ప్రజా పాలన అని స్పష్టం చేశారు. 'ఎవరికైనా నష్టం జరిగిదే... స్వేచ్ఛ గా ఇందిరాపార్కు దగ్గర నిరసన చేసే స్వేచ్ఛ కాంగ్రెస్ ఇచ్చింది. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే తెలంగాణ ప్రజలు స్వేచ్ఛ కోరుకున్నారు. అందుకే మా ప్రభుత్వం స్వేచ్ఛ ను ఇచ్చింది. ఇందిరాపార్కు మాత్రమే కాదు... ఏ జిల్లా కలెక్టర్ ఆఫీస్ కు వెళ్లినా నిరసన చేసే స్వేచ్ఛ ఇచ్చింది. సామాజిక తెలంగాణ కోరుకుంటే.. కులగణన చేసి సామాజిక తెలంగాణ సాదిస్తున్నాం. కొత్త సెలబస్ తో తెలంగాణ ప్రజలను మోసం చేసేలా మీ ప్రకటన ఉంది. బిఆర్ఎస్‌ను నమ్మే పరిస్థితిలో తెలంగాణ ప్రజలు లేరు. సీఎం రేవంత్ రెడ్డి పాలన ఇంకో పదేళ్లు ఉంటుంది. బిఆర్ఎస్ అధికారంలోకి తెచ్చుకుని బందీలుగా ఉండాలని ఎవరూ అనుకోరు. కేసీఆర్ పదేళ్ల లో సామాజిక తెలంగాణ కోసం పనిచేయలేదని కవిత చెప్పకనే చెప్పింది.

# ఎస్ఎల్‌బీసీ పనులపై కమిటీ నియమిస్తాం..

(మొదటి పేజీ తరువాయి)



మాట్లాడారు. కాళేశ్వరానికి వెచ్చించిన నిధులను ప్రాణహిత, డిండి, ఎస్ఎల్‌బీసీ, దేవాదుల, పాలమూరుట రంగా రెడ్డి, సీతారామ తదితర ప్రాజెక్టులపై వెచ్చించి ఉంటే, ప్రాజెక్టులన్నీ పూర్తయ్యేవని యావత్ తెలంగాణ సస్యశ్యామలమయ్యేదని అభిప్రాయపడ్డారు. కృష్ణా జలాల విషయంలో బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం 512 టీఎంసీలు ఆంధ్రాకు, 218 టీఎంసీలు తెలంగాణకు కేటాయింపులు జరిగాయని, అందుకు గత ప్రభుత్వం అంగీకరించి రైతులకు అన్యాయం చేసిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. 40 50 ఏండ్ల నుంచి ఉమ్మడి జిల్లాలో సాగు నాగార్జున్‌సాగర్ జలాలపై ఆధారపడి ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాము కృష్ణా జలాల విషయంలో చాలా పట్టింపుగా ఉన్నామని తేల్చిచెప్పారు. కృష్ణా జలాల్లో 70 శాతం వాటా తెలంగాణకు, 30శాతం వాటా ఆంధ్రాకు కేటాయించాలనే డిమాండ్‌ను ఎత్తుకున్నామని వెల్లడించారు. ఈ మేరకు బ్రిజేశ్ ట్రిబ్యునల్ ఎదుట ప్రతిపాదనలు ఉంచామని, కేటాయింపుల విషయంలో పునరాలోచించాలని కోరామని తెలిపారు. తమ వాదనలను బ్రిజేశ్ ట్రిబ్యునల్ అంగీకరించి కృష్ణా జలాలను న్యాయబద్ధంగా కేటా యించేందుకు సిద్ధమైందని స్పష్టం చేశారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన నైతిక విజయమని కొనియాడారు. తమ ప్రభుత్వం తిరిగి ప్రాజెక్టులు, రిజర్వాయర్ల నీటి నిల్వసామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. కాలువలు, ప్రాజెక్ట్ గేట్లను పర్యవేక్షించే లష్కర్ వ్యవస్థ సుప్తావస్థలోకి వెళ్లిందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు దఫాల్లో 1,100 ఇంజినీర్లను కొత్తగా నియమించామని తెలిపారు. అలాగే 1,800 మంది లష్కర్లను ఔట్ సోర్సింగ్ ద్వారా రిక్రూట్ చేశామని, తద్వారా ఇరిగేషన్‌శాఖను బలోపేతం చేశామన్నారు. తమ ప్రభుత్వం నీటిపారుదులశాఖకు ప్రాధాన్యమిస్తుందని, రాష్ట్ర బడ్జెట్‌లో ఈశాఖకు రూ.23 వేల కోట్లు కేటాయించడమే అందుకు నిదర్శనమన్నారు.

**ఎస్ఎల్‌బీసీ పనులపై ఎక్స్‌పర్ట్స్ కమిటీ..:** ఎస్ఎల్‌బీసీ పనులపై రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని మంత్రి తెలిపారు. త్వరలోనే జాతీయస్థాయిలో అనుభవజ్ఞుల (ఎక్స్‌పర్ట్స్) కమిటీ నియమిస్తామని తెలిపారు. ఉమ్మడి నల్లగొండకు సాగు, తాగునీటిని సరఫరా చేసి జిల్లావాసుల చిరకాల వాంఛను తీరుస్తామని తెలిపారు. అలాగే డిండి, గంధమల, ఉదయ సముద్రం ప్రాజెక్టులు కూడా గత పాలకుల నిర్లక్ష్యానికి గురయ్యాయని, తాము తిరిగి ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. ప్రాజెక్టులకు సంబంధించి ఇప్పటికే భూసేకరణ పూర్తయిందని వెల్లడించారు. గతేడాది వానకాలంలో 66.7 లక్షల ఎకరాల్లో వరి సాగైందని, 153 లక్షల మెట్రిక్ ధాన్యం చేతికి వచ్చిందని గుర్తుచేశారు. ఈ యాసంగిలో 55 లక్షల ఎకరాల్లో 127 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం చేతికొస్తున్నదని తెలిపారు. ఇవన్నీ ఆల్ టైం రికార్డు అని, దేశంలో మరే ఇతర రాష్ట్రంలోనూ ఇంత ధాన్య పండదని స్పష్టం చేశారు. నిరుపేదలకు గతేడాది దొడ్డు బియ్యం పంపిణీ చేస్తే, అవి రీసైక్లింగ్‌కు వెళ్లేవని, జనం తినడానికి ఆ బియ్యం పనికి వచ్చేది కాదని గుర్తుచేశారు. ఈమాత్రం దానికి ప్రభుత్వానికి రూ.10వేల కోట్లకుపైగా ఖర్చయ్యేదన్నారు. తమ ప్రభుత్వం ఏటా రూ.13 వేల కోట్లు వెచ్చించి, రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేసి వారి కడుపునింపుతున్నామని, అన్ని పథకాల కంటే తనకు నచ్చిన పథకం సన్నబియ్యం పథకమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ పథకానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తున్నదని, ప్రజలు తమదే నిజమైన ప్రజాపాలన అని కొనియాడుతున్నారని వెల్లడించారు. ఉమ్మడి జిల్లా వాసుల తాగు, సాగునీటి అవసరాలు తీర్చేందుకు ఎస్ఎల్‌బీసీ పనులను పూర్తి చేసి తీరుతామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టులను పట్టించుకోలేదని మండిపడ్డారు. కనీసం ధార్మారం పంట కాలువలను సైతం బాగు చేయలేదనిధ్వజమెత్తారు. తెలంగాణకు నిజమైన విలన్ కాంగ్రెస్ అని ఇటీవల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొన్నారని మంత్రి మండిపడ్డారు. 'స్వరాష్ట్రం ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అవుతుందా?' అని కేసీఆర్‌ను ఉద్దేశిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కొన్నిచోట్ల చౌక దుకాణాలు ఖాళీగా ఉన్నాయని, వాటిని గుర్తించి వెంటనే పునరుద్ధరించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌కు కోమటిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

### జన్మనిచ్చిన తాటిపాములను మరిచిపోను..

తనకు జన్మనిచ్చిన గ్రామం తాటిపాములను ఏనాడూ మర్చిపోనని మంత్రి ఉత్తమ్ అన్నారు. తాటిపాములలో రూ.20 కోట్లతో నిర్మించే యశ్వంతాపూర్ వాగుపై చెక్ డ్యాం, ఇతర అభివృద్ధి పనుల శంకుస్థాపనకు మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావులతో కలిసి హాజరయ్యారు. దేవాదుల చివరి ప్యాకేజీ నుంచి చెన్నూరు రిజర్వాయర్ నుంచి తాటిపాముల మీదుగా తిరుమలగిరికి సాగునీటిని తరలిస్తామని ఉత్తమ్ తెలిపారు. తన చిన్నతనంలో ఆ వాగుపై ఆడుకున్నానని గుర్తుచేసుకున్నారు. గ్రామంలో ఉన్నత పాఠశాల భవన నిర్మాణానికి రూ.కోటి, ప్రాథమిక పాఠశాలకు రూ.కోటి నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. ఎస్ఎల్‌బీసీ పూర్తయితే నల్లగొండ జిల్లా సస్యశ్యామలం అవుతుందని చెప్పారు. కార్యక్రమాల్లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎంపీలు రఘువీర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీలు శంకర్‌నాయక్, నెల్లికంటి సత్యం, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# బయాలజీ ఈజీ... ఫిజిక్స్ టఫ్

## ముగిసిన నీట్ యూజీ%-2025
## రాష్ట్రవ్యాప్తంగా 190 కేంద్రాల్లో పరీక్ష

**హైదరాబాద్, మే 4:** ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయుష్ తదితర వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాలకు జాతీయస్థాయిలో నిర్వహించిన నీట్(నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్)- యూజీ (అండర్ గ్రాడ్యుయేట్) ప్రశాంతంగా ముగిసింది. ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకూ పెన్-పేపర్ (ఓఎంఆర్ షీట్) విధానంలో పరీక్ష నిర్వహించారు. దేశవ్యాప్తంగా 550 పట్టణాల్లో 5వేలకుపైగా కేంద్రాల్లో ఈ పరీక్ష జరిగింది. దాదాపు 22.7 లక్షల మంది నీట్ యూజీ- 2025కు దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా చూస్తే...190 పరీక్ష కేంద్రాల్లో పరీక్ష జరిగింది. 72,507 మంది విద్యార్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోగా, 90 శాతానికి పైగా హాజరైనట్టు అధికారులు చెబుతున్నారు. 2024లో 77,849 మంది పరీక్ష రాయగా, 47,371 మంది విద్యార్థులు క్వాలిఫై అయ్యారు. ఈ ఏడాది జరిగిన పరీక్షకు హాజరైన విద్యార్థులు బయాలజీ నుంచి అడిగిన ప్రశ్నలు తేలిగ్గా ఉన్నాయని, ఫిజిక్స్ అత్యంత కఠినంగా ఉందని పేర్కొన్నారు.

### ఎన్‌సీఈఆర్‌టీ నుంచి ఎక్కువ ప్రశ్నలు

నీట్ యూజీ పరీక్షలో ఫిజిక్స్ అత్యంత కఠినంగా, కెమిస్ట్రీ మధ్యస్తంగా, బయాలజీ తేలిగ్గా ఉన్నట్టు పరీక్షకు హాజరైన విద్యార్థులతోపాటు నిపుణులు సైతం అభిప్రాయపడుతున్నారు. కెమిస్ట్రీ, బయాలజీతో పోల్చుకుంటే ఫిజిక్స్ కఠినంగా ఉంది. బయాలజీ, కెమిస్ట్రీల్లో ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్ నుంచి బేసిక్ కాన్సెప్ట్‌లపై ప్రశ్నలు అడిగారు. 11వ తరగతితో పోలిస్తే.. 12వ తరగతి సిలబస్ నుంచి ఎక్కువ ప్రశ్నలు కనిపించాయి. బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ మూడు సబ్జెక్టుల్లోనూ థియరీ ఆధారిత ప్రశ్నల సంఖ్య ఎక్కువగా ఉంది. రీజన్, అసెర్షన్ ఆధారిత ప్రశ్నలు సైతం అడిగారు. మెమరీ ఆధారిత ప్రశ్నలు కూడా ఎదురయ్యాయి. ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్ బేసిక్స్, కాన్సెప్ట్‌లు, ఫార్ములాలపై పట్టుతోపాటు అప్లికేషన్ ఆధారిత ప్రిపరేషన్ సాగించిన విద్యార్థులు పరీక్షలో ఎక్కువ స్కోర్ చేసేందుకు అవకాశముందని నిపుణులు పేర్కొంటున్నారు.

### బయాలజీ సులభం

బయాలజీ విభాగంలో బోటనీ నుంచి 45 ప్రశ్నలు, జువాలజీ నుంచి 45 ప్రశ్నలు చొప్పున మొత్తం 90 ప్రశ్నలు అడిగారు. బోటనీ, జువాలజీ నుంచి అడిగిన ప్రశ్నలు సులభంగా ఉన్నాయని పరీక్ష రాసిన అభ్యర్థులు పేర్కొన్నారు. ఇందులో ఎక్కువగా ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్ నుంచి బేసిక్ కాన్సెప్ట్‌లపై ప్రశ్నలు అడిగారు. అంతేకాకుండా బయాలజీలో డైరెక్ట్ ప్రశ్నలు ఎక్కువగా కనిపించాయి. జెనెటిక్స్, హ్యుమ్యాన్ ఫిజియాలజీ, ఎకాలజీ నుంచి ఎక్కువ ప్రశ్నలు అడిగారు. థియరీ ఆధారిత, దయాగ్రమ్ ఆధారిత ప్రశ్నలు ఎదురయ్యాయి. బోటనీ, జువాలజీ నుంచి పలు ప్రశ్నలు సుదీర్ఘంగా ఉన్నాయి. దీంతో ఈ విభాగంలోని ప్రశ్నలకు సమాధానాలు గుర్తించేందుకు కొంత ఎక్కువ సమయం కేటాయించాల్సి వచ్చినట్టు విద్యార్థులు పేర్కొంటున్నారు. గతంతో పోల్చినప్పుడు ఈసారి బయాలజీ నుంచి ప్రామాణిక ప్రశ్నలు అడిగారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### కెమిస్ట్రీ మధ్యస్తం

కెమిస్ట్రీ నుంచి అడిగిన 45 ప్రశ్నల్లో కొన్ని ప్రశ్నలు కఠినంగా ఉండగా.. మొత్తమ్మీద ఈ విభాగం మధ్యస్తంగా ఉన్నట్టు చెబుతున్నారు. అయితే గతేడాది అడిగిన ప్రశ్నలతో పోలిస్తే మాత్రం ఈసారి కెమిస్ట్రీ విభాగంగా కొంత కఠినంగా ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆర్గానిక్ కెమిస్ట్రీ నుంచి అడిగిన ప్రశ్నలు సుదీర్ఘంగా ఉన్నాయి. ఫిజికల్ కెమిస్ట్రీ, ఇనార్గానిక్ కెమిస్ట్రీల కాన్సెప్ట్‌ల నుంచి ప్రశ్నలు అడిగారు. కోఆర్డినేషన్ కాంపౌండ్స్ నుంచి 2 ప్రశ్నలు, కెమికల్ బాండింగ్, కెమికల్ ఈక్వలిబ్రియంల నుంచి 1 ప్రశ్న చొప్పున అడిగారు. కెమిస్ట్రీలోనూ అధికంగా ఎన్‌సీఈఆర్‌టీ నుంచి ప్రశ్నలు అడిగారు. కొన్ని పశ్నలు మాత్రమే అప్లికేషన్ ఆధారితంగా, లోతుగా ఆలోచించి సమాధానాలు గుర్తించాల్సినవి ఉన్నాయి.

### ఫిజిక్స్ క్లిష్టం

ఫిజిక్స్ క్లిష్టంగా, ట్రిక్కీగా ఉందని అభ్యర్థులు, నిపుణులు పేర్కొంటున్నారు. ఈ విభాగం నుంచి అడిగిన ప్రశ్నలు సుదీర్ఘంగా ఉండటంతో వీటికి సమాధానాలు సాధించడంలో సమయాభావం ఎదురైనట్టు చెప్పారు. ఫిజిక్స్ నుంచి అడిగిన 45 ప్రశ్నలకు సమాధానాలు గుర్తించేందుకు దాదాపు గంటర్నర సమయం పట్టినట్టు కొంతమంది విద్యార్థులు వెల్లడించారు. గతేడాది ఎక్కువగా ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్ నుంచి ప్రశ్నలు అడిగితే.. ఈ ఏడాది 'అవుట్ ఆఫ్ ది బాక్స్'ప్రశ్నలు ఎదురైనట్టు పేర్కొంటున్నారు. బయాలజీ, కెమిస్ట్రీతో పోల్చినప్పుడు ఫిజిక్స్ అత్యంత కఠినంగా ఉన్నట్టు నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# పోరుబాటకు సై

(మొదటి పేజీ తరువాయి)

సంఘాల నేతలు జి.సదానందం గౌడ్, చావ రవి, కె. గౌతమ్‌కుమార్ పి.దామోదర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఈ నెల 20న జరిగే అఖిల భారత ఉద్యోగుల సార్వత్రిక సమ్మెకు టీజేఏసీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.

### ప్రభుత్వం పట్టించుకోనందుకే..

మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. తక్షణ పరిష్కారం కోసం ఒత్తిడి చేశాం. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రిని కలిసినప్పుడు కొన్నిరోజులు వేచిచూడాలని చెప్పారు. ప్రభుత్వానికి ఆర్థికపరమైన ఇబ్బందులున్నందున మేము కూడా ఓపిక పట్టాం. కానీ ప్రభుత్వం ఏర్పాటై ఏడాదిన్నర కావస్తోంది. ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదు. దీనిపై ప్రభుత్వ పెద్దలను కలిసేందుకు ఎన్నోసార్లు ప్రయత్నాలు చేశాం. కొందరు మంత్రులు గంటల తరబడి వెయిట్ చేయిస్తూ చివరకు అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదు. క్షేత్రస్థాయి ఉద్యోగులు మాపై తీవ్రమైన ఒత్తిడి తెస్తున్నారు. వారిలో ఓపిక నశించింది. కొందరిలో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆందోళనల బాట పట్టాం. ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరిస్తే పునరాలోచన చేస్తాం.

– మారం జగదీశ్వర్, టీజేఏసీ చైర్మన్

# ఇవాళ్టి నుంచి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు..

**హైదరాబాద్:** రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానుందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతులకు వ్యవసాయ సాంకేతికతలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. జూన్ 13 వరకు 1,200 గ్రామాల్లో ఈ ప్రోగ్రాం నిర్వహించనున్నట్లు ఆయన ఆదివారం ఒక ప్రకటనలో . 'ఈ కార్యక్రమం శాస్త్రవేత్తలకు, విద్యార్థులకు క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను అర్థం చేసుకుని, పరిష్కారం చూపే అవకాశం కల్పిస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది' అని పేర్కొన్నారు. రైతులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని వ్యవసాయ సంబంధిత అనుమానాలను శాస్త్రవేత్తల ద్వారా నివృత్తి చేసుకోవాలని కోరారు. కార్యక్రమ పర్యవేక్షణకు వ్యవసాయ శాఖ నుంచి నోడల్ అధికారులను నియమించామని చెప్పారు. ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్? వర్సిటీ ఆధ్వర్యంలో రూపొందిన ఈ కార్యక్రమంలో ఒక టీమ్‌లో నలుగురు చొప్పున మొత్తం 200 మంది శాస్త్రవేత్తలు 6 వారాల పాటు వారానికి ఒక గ్రామంలో పర్యటిస్తారని వివరించారు. ప్రతి బృందంలో ఇద్దరు శాస్త్రవేత్తలతో పాటు అగ్రికల్చర్? విద్యార్థులు, అగ్రి ఆఫీసర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, అభ్యుదయ రైతులు, స్కూల్? టీచర్లు, విద్యార్థులు భాగస్వామ్యం కానున్నారని తెలిపారు.

# రేపు తెలంగాణకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ..



**హైదరాబాద్:** రేపు(సోమవారం) తెలంగాణలో కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ పర్యటించనున్నారు. కాగజ్ నగర్, హైదరాబాద్‌లో జాతీయ రహదారులు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలను చేయనున్నారు. ఉదయం 9 గంటలకు నాగ్ పూర్ ఎయిర్ పోర్టు నుంచి హెలికాప్టర్‌లో సిర్పూర్ కాగజ్ నగర్‌కు చేరుకోనున్నారు. ఉదయం 10.15కి కాగజ్ నగర్ చేరుకోనున్న గడ్కరీ.. 10.30 నుంచి 11.30 వరకు జాతీయ రహదారుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 11.45 కు కాగజ్ నగర్ నుంచి కన్హా శాంతివనం పయనం కానున్నారు. మధ్యాహ్నం 1 గంట నుంచి 3.30 వరకు కన్హా శాంతి వనం సందర్శించనున్నారు. సాయంత్రం 4 గంటలకు బీహెచ్ఈఎల్ ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవం చేయనున్నారు. సాయంత్రం 5 గంటలకు అంబర్ పేట ఫ్లై ఓవర్ విజిట్ అండ్ ప్రారంభోత్సవం చేయనున్నారు. సాయంత్రం 6 గంటలకు అంబర్ పేట్ గ్రౌండ్‌లో సభలో పాల్గొన్ని.. పలు ప్రాజెక్టులకు వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. రాత్రి 7 గంటలకు తిరిగి బేగంపేట్ ఎయిర్ పోర్ట్ నుంచి ఢిల్లీ పయనం కానున్నారు.

# దరువు అంజన్నకు గద్దర్ ఐకాన్ 2024 అవార్డు ప్రధానం




**తెలంగాణ ఉద్యమంలో దరువు అంజన్నది కీలకపాత్ర**

**గడ్డం ప్రసాద్ శాసనసభ స్పీకర్**

**దరువు అంజన్న మా నాన్నతో కలిసి ఉద్యమంలో ప్రయాణం చేశారు**

**: వెన్నెల గద్దర్ టి ఎస్ ఎస్ చైర్మన్**

**దరువు అంజన్న నికార్సైన ఉద్యమకారుడు :విమలక్క**

కుత్బుల్లాపూర్ మే 4 (వాయిస్ టుడే) గద్దర్ ప్రపంచ చరిత్రలో నిలిచిపోయాడని అతని బ్రతుకంతా ప్రజలతోనే గడిపాడని దళిత బహుజన వాడల్లో వెలుగైనాడని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు, సాయి అలేఖ్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో భాస్కర ఆడిటోరియంలో జరిగిన గద్దర్ ఐకాన్ అవార్డ్స్ 2024 ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు, కాంగ్రెస్ ప్రభుత్వం గద్దర్ చేసిన సేవలను గుర్తించి ఆయన పేరు మీద గద్దర్ అవార్డులు ఇస్తుందని ఆయన గుర్తు చేశారు, తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం మా నాన్న త్యాగాలను గుర్తించి గద్దర్ అవార్డుల పేరున గొప్ప కార్యక్రమం చేపట్టడం హర్షనీయమన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులకు పెద్దపీట వేస్తుందని అన్నారు, టూరిజం శాఖ చైర్మన్ పటోళ్ల రమేష్ రెడ్డి మాట్లాడుతూ గద్దర్ చేసిన సేవలు మరువలేవని ఆయన పేరుమీద అవార్డు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని అన్నారు, సాయి అలేఖ్య సాంస్కృతిక సంస్థను అభినందించారు , ప్రజా గాయని విమలక్క మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన ఇంతమంది కళాకారులను గుర్తించడం చాలా హర్షించదగ్గ విషయమని అన్నారు, టూరిజం శాఖ మాజీ చైర్మన్ శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ సాయి అలేఖ్య సాంస్కృతిక సంస్థ కళాకారుల పట్ల ఎంతో శ్రద్ధ వహించి వారిలో నిగూఢమైనటువంటి కళను వెలికి తీసే ప్రయత్నం చేస్తుందని వారి సేవలు అభినందనీయమన్నారు. సభకు వేణుగోపాల చారి అధ్యక్షత వహించారు, సీ ఎల్ యాదగిరి, చైతన్య పాటశాలల చైర్మన్ శివరాత్రి యాదగిరి, వీర భోగ వసంత రాయులు అతిథులుగా పాల్గొన్నారు,

ఇందులో భాగంగా ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన అరుణ అశోక్ దంపతులను ముఖ్య అతిథులు శాలువా కప్పి సత్కరించారు, అవార్డు గ్రహీత దరువు అంజన్న మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తాను చేసిన త్యాగాన్ని గుర్తించి గద్దర్ ఐకాన్ అవార్డు 2024 కు ఎంపిక చేసిన సాయి అలేఖ్య సాంస్కృతిక సేవా సంస్థ చైర్మన్ అరుణ పేరుపేరునా అభినందించారు, గద్దర్ అవార్డు అందుకోవడం చాలా గర్వంగా ఉందని అన్నారు ఈ సందర్భంగా కళాకారులు పాడిన పాటలు అలరించాయి.



## ఓల్డ్ బోయిన్పల్లి హరిజన బస్తిలో తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**ప్రారంభించిన మేడ్చల్ జిల్లా బిజెపి నాయకుడు కాంతారావు**

కంటోన్మెంట్ మే 4 (వాయిస్ టుడే ప్రతినిధి): మానవసేవే మాధవసేవగా భావించి సామాజిక దృక్పథంతో పేద మధ్యతరగతి ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు బిజెపి నాయకుడు తిరుపతి యాదవ్ తెలిపారు. ఓల్డ్ బోయిన్ పల్లి లోని హరిజన బస్తీలో పేద ప్రజల నిమిత్తం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వారికి పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా బిజెపి నాయకుడు మాధవరం కాంతారావు హాజరయ్యారు. బిపి, షుగర్, థైరాయిడ్ తో పాటు ఇతర వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వారికి తగిన వైద్య చికిత్సలు కూడా అందించేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. మధ్యతరగతి బలహీన వర్గాల ప్రజలకు సేవ చేయాలని సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమలు చేస్తూ ప్రజల ఆరోగ్యాలు కాపాడడంలో తనకెంతో సంతృప్తి ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్పల్లి బిజెపి డివిజన్ అధ్యక్షుడు సంతోష్ గౌడ్, డివిజన్ జనరల్ సెక్రెటరీ మనోజ్,జగదీష్,రమేష్,సాయి శంకర్, వరుణ్,మనోజ్, నాయకులు పాల్గొన్నారు.

## ఏ బి సి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ నవ్వుల దినోత్సవం

**పాల్గొన్న ఏ బి సి లాఫింగ్ క్లబ్ చెర్మన్ సత్యనారాయణ**



కంటోన్మెంట్: మే 4 (వాయిస్ టుడే ప్రతినిధి) జీవితంలో నవ్వుతూ ఉండడం మూలంగా నిత్య యవ్వనంగా కనపడుతామని, నవ్వుతో యుద్ధాన్ని సైతం నివారించవచ్చని ఏ బి సి లాఫింగ్ క్లబ్ చైర్మన్ సత్యనారాయణ అన్నారు. ప్రపంచ నవ్వుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పికెట్ గార్డెన్ నుండి ప్యాట్నీ వరకుఏ బి సి లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. శారీరక దృఢత్వానికి మానసిక ఉల్లాసానికి హాస్యం ఎంతగానో దోహదపడుతుందని ఆయన అన్నారు. లాఫింగ్ యోగ మూలంగా మానసిక ప్రశాంతత చేకూరడంతో పాటు శారీరక వ్యాయామం కూడా జరుగుతుందని అన్నారు. ప్రతి ఏటా మే మొదటి వారంలో ప్రపంచ నవ్వుల దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. లాఫింగ్ క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షుడు మదన్ కటారియా తన సందేశాన్ని అందించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 41,హైదరాబాద్ లో 27 లాఫింగ్ క్లబ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆరోగ్యకర సమాజానికి నవ్వు అత్యంత కీలకమని అన్నారు. ప్రతి ఒక్కరూ లాఫింగ్ యోగా నేర్చుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. నగరానికి చెందిన వివిధ లాఫింగ్ క్లబ్లో అధ్యక్షులు సఫిల్ గూడ వెంకట చారి, పబ్లిక్ గార్డెన్ మహేందర్ , నజీద్ నజీద్, సికింద్రాబాద్ సుధీర్, మణికొండ లక్ష్మీనారాయణ లు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు మణిమంజరి కి సగర సేవాశిఖరి అవార్డు ప్రధానం చేసిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్




సైఫాబాద్ : మే 04 ( వాయిస్ టుడే ) : హైదరాబాద్ రవీంద్రభారతిలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సగర భగీరథ మహర్షి జయంతోత్సవం తెలంగాణ సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్ అధ్యక్షతన జరిగిన సభ కు ముఖ్య అతిథిగా పాల్గొని పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. విద్య వల్లనే ఉన్నత శిఖరాలకు ఎదుగగలుగుతాం అని, తాను విద్యార్థి సంఘ రాజకీయాల్లో కాలేజి సంఘ ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎన్నికై 36 సంవత్సరాలుగా అనేక ఉద్యమాల్లోపాల్గొని ఈరోజు ఇక్కడ ఉన్నానని పేర్కొన్నారు. మీరు రాజకీయంగా ఎదగాలంటే సగరులు ఐక్యంగా ఉండాలన్నారు. కష్టపడి పనిచేసే శక్తి ఉంది. భగీరథ సాధ్యం చేసుకున్నటువంటి స్ఫూర్తితో శాసనసభలో ఇద్దరు ఎమ్మెల్యేలు ఉండేలా మీరు ముందుకు పోవాలనీ ఆయన సూచించారు. రాజకీయంగా ఐక్యత ఉండాలని, మీకు ఐక్యత ఉంటే ప్రభుత్వమే మిమ్మల్ని పిలిచి ఏం కావాలో ఇస్తుందన్నారు. భారత్ జోడోయాత్ర సందర్భంగా సామాజిక న్యాయం జరగాలని జిత్నే అబాధి ఉత్నే ఇసిదరి అని చెప్పి తెలంగాణలో కులగణన చేసిందన్నారు. సామాజిక పరంగా రాబోయే కాలంలో తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో అందరికీ న్యాయం చేయడానికి సమగ్ర ప్రణాళికతో ముందుకు పోతున్నామని వివరించారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి, కంచే ఐలయ్య ను కలిసి మీ సామాజిక పరిస్థితులు వివరించాలని వారి ఆయన సూచించారు. సగర సంఘం కి అండగా ఉంటారని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సమాజంలో బడుగుబలహీన వర్గాలకు సేవలు అందిస్తున్న బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు మణి మంజరి కి సగర సేవాశిఖరి అవార్డును మంత్రి ఇచ్చి షాలువ మెమొంటో తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్, బాలరాజ్ గౌడ్, వెంకన్న గౌడ్, విజయ్ కుమార్ గౌడ్, మణి మంజలి, పల్లవి, మారుతి సాగర్, కుందాల గణేష్ చారి తదితరులు పాల్గొన్నారు.



## గ్రామగ్రామాన త్యాగయ్య కీర్తనల ప్రచారం కల్పిస్తాం

**– పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**– ఎల్.బి.ఇండోర్ స్టేడియంలో ఘనంగా త్యాగరాజ స్వామి జయంతి ఉత్సవాలు**

శాస్త్రీయ సంగీతాన్ని ఊపిరిగా భావించి అదే ధ్యాస అదే శ్వాస గా వున్న సంగీత కళాకారులకు త్యాగరాజు పూజ్యనీయులని, ఆయనే వారికి ఆరాధ్య దేవుడని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కొనియాడారు. కర్ణాటక శాస్త్రీయ సంగీత సామ్రాజ్యాన్ని వాగ్గేయకారుడు త్యాగయ్య అధిరోహించడం తెలుగు వారందరికీ గర్వకారణం అని ఆయన అన్నారు. ఆదివారం తెలంగాణ ప్రభుత్వ సంగీత నాటక అకాడమి ఆధ్వర్యంలో బషీర్ బాగ్ లాల్ బహదూర్ శాస్త్రి ఇండోర్ స్టేడియంలో ప్రముఖ వాగ్గేయకారులు శ్రీత్యాగరాజ స్వామి 258వ జయంతి మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిధిగా విచ్చేసిన సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జ్యోతి ప్రకాశనం చేసి ఉత్సవాలను ప్రారంభించారు. గాయకులతో కలసి పంచరత్న కీర్తనల గాన గోష్టిలో కూర్చుని ఆలాపన చేస్తూ ఉత్సాహపరచారు. త్యాగరాజు విరచిత పంచరత్న కీర్తనలను వింటూ ఆయన్ని స్మరించుకోవడం గొప్ప అదృష్టభాగ్యం అని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణలో సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో గ్రామగ్రామంలో త్యాగరాజ కీర్తనలను బహుళ ప్రాచుర్యం కల్పించడానికి కృషి చేస్తామని తెలిపారు.



## రాఘవేంద్ర కాలనీలో రోడ్డు, డ్రైనేజీ సమస్యలపై కాలనీ వాసులతో కలిసి పర్యటించిన బీజేపీ నేత చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి

కుత్బుల్లాపూర్ మే 4(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి రాఘవేంద్ర కాలనీ లో రోడ్డు,డ్రైనేజీ మరియు శానిటైజెషన్ సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని కాలనీ వాసులు తెలియజేయడంతో కాలనీ వాసులతో కలిసి కాలనీ లో పర్యటించి కాలనీ లో ఉన్న సమస్యల యొక్క వివరాలను కాలనీ వాసులను అడిగి తెలుసుకున్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు బీ.వీ నారాయణ,132 జీడిమెట్ల డివిజన్ బీజేపీ అధ్యక్షులు జోగిని రాజు,ఏ.ఉమాపతి రావు,బి. సతీష్,ఆర్. చంద్రమౌళి,వి.శ్రీకాంత్,సతీష్ చక్రవర్తి,పి.వి.శ్రీనివాస్,ఉపేంద్ర,ఎం.కోటేశ్వర్ రావు, రాములు గౌడ్,మహేందర్ రెడ్డి,మల్లేష్ గౌడ్,మాధవ రెడ్డి,జ్ఞానేశ్వర్ గౌడ్, రామానుజం, ఎచ్.డి.ఎఫ్.సి. రాజు తదితరులు పాల్గొన్నారు.



## పిల్లల ఆటవిడుపుకు, పెద్దల మానసిక ప్రశాంతతకు పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయి : ఎమ్మెల్యే , ఎంపీ

కుత్బుల్లాపూర్ మే 4(వాయిస్ టుడే): 125 – గాజుల రామారం డివిజన్ మహాదేవపురంలో 90 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన మహదేవపురం పార్కును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... పిల్లల ఆటవిడుపుకు, పెద్దలకు మానసిక ప్రశాంతతకు చేకూర్చడంలో పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయని, పార్కులను పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇబ్రహీం ఖాన్, తెలంగాణ సాయి, చెట్ల వెంకటేష్, సుంకరి చందు, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, ఆంజనేయులు, రాములు గౌడ్, వహీద్, దూలప్ప, బోయిని మహేష్, శివ నాయక్, ప్రసాద్, మహదేవపురం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ బాబు, ఉపాధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, రంగా రావు, కోశాధికారి ప్రభాకర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ రామచంద్ర రెడ్డి, ప్రవీణ్ కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సోనీ కాకతీయ వైన్స్.. దుకాణం ముందు మందు తాగి జగదీష్ అనే వ్యక్తి మృతి



జూబ్లీహిల్స్ 4 మే (వాయిస్ టుడే): రహమత్ నగర్ డివిజన్ వినాయక నగర్ లో నివసిస్తున్న జగదీష్ ఆదివారం రోజు పెద్దమ్మ నగర్ లో ఉన్న సోనీ కాకతీయ వైన్స్ లో మందు తాగి తన ప్రాణాలు కోల్పోయాడు..అతని వయస్సు 36 సంవత్సరాలు ఆఫీస్ బాయ్ గా పనిచేసే జగదీష్ ఇతనికి ఇద్దరు పిల్లలు బీద కుటుంబానికి చెందిన జగదీష్.. ఆదివారం రోజు తమ ప్రాణాలు కోల్పోయారు..డెడ్ బాడీ ను గాంధీ హాస్పిటల్ తరలించిన బోరబండ పోలీస్ సిబ్బంది .. గతంలో కూడా ఈ ఘటనలు సోనీ కాకతీయ ముందు జరుగుతూనే ఉన్నాయి.. కానీ ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టడం లేదని స్థానికులు తెలిప్యారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
సోమవారం, 5 మే 2025

# సికింద్రాబాద్‌లోని ఓ భవనం నాలుగో అంతస్తు లో అగ్నిప్రమాదం



## మహాత్మా నగర్‌లో బస్తి వాసుల సమీక్ష

జూబ్లీహిల్స్ 4 మే (వాయిస్ టుడే) : రహేమాత్ నగర్ డివిజన్ మహాత్మా నగర్ లో ప్రజలకు ఉన్న సమస్యల కొరకు బస్తి వాసులకు ఉన్న అనవసరమైన ఆరోపణలు, తరచుగా వాదనలు, పెరుగుతున్న ఘర్షణలు మరియు శాంతంగా ఉండే నివాసితులపై వ్యక్తులు తప్పుడు కేసులు దాఖలు చేయడం వంటి అనేక ఇబ్బందికరమైన పరిణామాలను మాపై చేస్తున్న కొందరు నాయకులు... దోహదపడుతున్నాయని మేము విశ్వసిస్తున్న కొన్ని ముఖ్య కారణాలు ఇక్కడ ఉన్నాయి: సరైన వ్యవస్థ లేదా ప్రక్రియ అమలులో లేదు.మనకు ప్రస్తుతం మహాత్మా నగర్ లో గుర్తింపు పొందిన నాయకుడే లేరు.2017 నుండీ మహాత్మా నగర్ లో ఎన్నికలు జరగలేదు.. అప్పటి నుండీ మాపై ఈ నాయకులు చేస్తున్న దౌర్జన్యం సహించలేక పోతున్నామని తెలిప్యారు.. అంతర్గత విషయాలను చర్చించి పరిష్కరించడానికి చురుకైన కమిటీ లేదు.ఈ నిర్మాణం లేకపోవడం వల్ల, కమ్యూనిటీలో గందరగోళం మరియు అనైక్యత పెరుగుతోంది. మనం కలిసి వచ్చి అభివృద్ధి వైపు చురుకైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.. అలాగే.. ప్రతిపాదన: కొత్త కమ్యూనిట్ కమిటీని ఏర్పాటు చేయడానికి సరైన ఎన్నికను నిర్వహించాలని మేము ప్రతిపాదిస్తున్నాము. మహాత్మా నగర్ నివాసితుల శ్రేయస్సు కోసం స్పష్టమైన నియమాలు మరియు విధానాలను ఏర్పాటు చేయడానికి ఈ కమిటీ సహాయపడుతుంది. ఈ ఆలోచనతో ముందుకు సాగడానికి, మేము నివాసితులను కలిసి కమ్యూనిటి సమావేశానికి పిలుపునిచ్చాము కానీ కొందరు నాయకులు పిలిస్తే కూడా రాలేదని.. గత రెండు వారాల నుండి బస్సు వాసులు సమావేశం ఏర్పాటు చేస్తున్నామని.. సమావేశం ఉంటుందని తెలిపారు... ఇది ప్రతి ఒక్కరూ తమ ఆందోళనలను వ్యక్తపరచగల, సూచనలను పంచుకోగల మరియు మన భవిష్యత్తు కోసం సమిష్టి దృష్టిని రూపొందించడంలో సహాయపడే బహిరంగ వేదిక అవుతుందని తెలిపారు..., మేము గత రెండు వారాలుగా ఇటువంటి సమావేశాలను నిర్వహిస్తున్నాము మరియు వచ్చేవారం సమావేశం ఈ ప్రయత్నాలను కొనసాగిస్తుంది. మీ స్వరం మరియు ఉనికి ముఖ్యమైనవి మరియు మెరుగైన, ఐక్యమైన మహాత్మా నగర్ కోసం ఈ చొరవలో పాల్గొనమని మేము మిమ్మల్ని ప్రోత్సహిస్తున్నాము అని తెలిప్యారు. ఈ కార్యక్రమంలో భాస్కర్. రాజేష్.. శ్రీశైలం వెంకటేష్. నరసింహ కేశమ్మ. అలివేలు. సీతమ్మ. ఇతర బస్తివాసులు పాల్గొన్నారు..




## రెండు రోజుల్లో చోరి కేసును చేధించిన వారసుగూడ పోలీసులు...

**నిందితుల అరెస్టు...**

**చోరీ కి బాధితురాలి మేన కోడలు స్కెచ్...**

సికింద్రాబాద్, మే 4(వాయిస్ టుడే ప్రతినిధి): రెండు రోజుల క్రితం జరిగిన టు%-%లెట్ దొంగతనం కేసును వారాసిగూడ పోలీసులు చేధించారు. బాధితురాలి మేన కోడలే చోరీ సూత్రదారిగా తేల్చారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం వారాసిగూడ పోలీస్ స్టేషన్ లోఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి మీడియాకు వివరాలు వెల్లడించారు. పార్సిగుట్ట లో పారిజాతం(60) అనే మహిళ ఒంటరిగా అద్దెకు ఉంటుంది. ఆమె ఉంటున్న ఇంట్లో మరో గది ఖాళీగా ఉండటంతో ఇంటిముందు టు%-% లెట్ బోర్డు పెట్టారు. ఈనెల 2న మద్యాహ్నం ఇద్దరు ఆగంతకులు ఇల్లు అద్దెకు కావాలని లోనికి వచ్చి పారిజాతం ను కుర్చీలో కట్టేసి, నోటికి బ్యాండేజీ వేసి కత్తులతో బెదిరించి మూడు తులాల బంగారం నగలు, ఒక మొబైల్ ఫోన్ ను ఎత్తుకెళ్ళారు. బాధితురాలి ఫిర్యాదు తో కేసు నమోదుచేసుకున్న వారాసిగూడ పోలీసులు సీసీ టీవీ ఫుటేజీల ఆధారంగా ఎల్ల జ్యోతి(45) ఎలగరి శ్రీకాంత్(26), కొర్రోలు ఈశ్వర్(19)లు నిందితులుగా తేల్చారు. వీరిని ఆదివారం అదుపులోనికి తీసుకొని అరెస్ట్ చేశారు. బాధితురాలు పారిజాతం మేనకోడలు జ్యోతి తనకు పరిచయం ఉన్న శ్రీకాంత్ కు తన మేనత్త ఒక్కరే ఇంటిలో ఉంటారని, వెళ్ళి బంగారు నగలు చోరి చేయమని స్కెచ్ వేసింది. శ్రీకాంత్, తన ఫ్రెండ్ ఈశ్వర్ ను తీసుకొని వెళ్ళి ఈ చోరికి పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. అసలు సూత్రధారి జ్యోతి తో పాటు శ్రీకాంత్, ఈశ్వర్ లను పట్టుకున్న పోలీసులు వారి వద్ద నుంచి చోరి చేసిన 3 తులాల బంగారు నగలు, ఒక మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు. కేవలం రెండు రోజుల వ్యవధిలో చోరి కేసును చేధించి, చోరి సొత్తును రికవరీ చేసిన ఏసీపీ జైపాల్ రెడ్డి, సీఐ రమేశ్ గౌడ్, ఎస్ ఐ లు సుధాకర్, ప్రకాశ్ రెడ్డి, క్రైమ్ కానిస్టేబుల్స్ ఎండీ గాలేబ్,ఎమ్డీ దస్తగిరి,ఎస్.వేణు,బి.రామకృష్ణ తదితరులను డీసీపీ బాలస్వామి అభినందించి, రివార్డులను అందచేశారు.

## ఘనంగా రాగాల పల్లకి...



సికింద్రాబాద్, మే 04 (వాయిస్ టుడే ప్రతినిధి): పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాగాల పల్లకి స.రి.గ.మ.ప. కలిసి పాడుదాం! అంటూ వివిధ జిల్లాల గాయకుల పాటల సందడి ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరోనా ఆయుర్వేద వైద్యులు బొనిగి ఆనందయ్య హాజరై మాట్లాడుతూ వివిధ జిల్లాలకు చెందిన 50 మంది కళాకారులు తమ గానం వినిపించడం కోసం రావడం కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు మాట్లాడుతూ కళాకారుడికి నిజమైన బహుమతి ప్రోత్సహమేనని అన్నారు. మనం ఇచ్చే ప్రోత్సహంతో వారు ఎంతో గొప్ప కళాకారులు కాగలరని వివరించారు. అనంతరం సినీ నటి శ్వేతను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు గంటా రవికుమార్, నిర్వాహకులు పూనిపర్తి కృష్ణవేణి, రామకృష్ణ, కొండూరు హరినారాయణ రెడ్డి, వివిధ జిల్లాల గాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అగ్నికి ఆహుతైన ఎస్బీఐ బ్యాంకు శాఖ కార్యాలయం....

### సెలవు రోజు కావడంతో తప్పిన పెను ప్రమాదం...



సికింద్రాబాద్, మే 4 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ ప్యాట్నీ సెంటర్ వద్ద ఎస్బీఐ భవనం నాలుగో అంతస్తులో అగ్నిప్రమాదం సంభవించింది. ఆదివారం సాయంత్రం నాలుగో అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఘటనాస్థలికి చేరుకున్నఫైర్ సిబ్బంది మూడు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు చేసే ప్రయత్నం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే... సికింద్రాబాద్ పాట్నీసెంటర్లోని ఎస్బీఐ భవనం నాలుగో అంతస్తులో ఎస్బీఐ బ్యాంకు లోన్లకు సంబంధించి కార్యకలాపాలు నిర్వహిస్తుంటారు. అయితే ఆదివారం సాయంత్రం భవనం నాలుగో అంతస్తు నుంచి ఒక్కసారిగా దట్టమైన పొగలు, పెద్ద ఎత్తునమంటలు చెలరేగడంతో అటుగా వెళుతున్న వహనదారులు, స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అగ్ని ప్రమాద సంఘటపై స్థానికులు ఇచ్చిన సమాచారంతో అక్కడకు చేరుకున్న ఫైర్ సిబ్బంది మూడు ఫైర్ ఇంజన్లతో మంటలు ఆర్పుతున్నారు. సంఘటనా స్థలానికి భారీ క్రేన్ను తెప్పించిన ఫైర్ సిబ్బంది క్రేన్సహాయంలో మంటలు అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. మంటలు నాలుగో అంతస్తునుంచి కిందకు రాకుండా ఉండేందుకు ఫోమ్తో పిచికారి చేస్తున్నారు. అగ్ని ప్రమాదం జరిగినభవనానికి చుట్టు పక్కల పలు వ్యాపార సముదాలు కొనసాగుతున్న భవనాలు ఉన్నందున ఆ భవనాలకు మంటలు వ్యాపించకుండా ఫైర్ సిబ్బంది ప్రయత్నాలు చేస్తున్నారు. నాలుగో అంసత్తులో పూర్తిగా బ్యాంకు లోన్లకు సంబంధించిన వ్యవహారాలు ఉండటంవల్ల అందులో చాలా ఎక్కువా ఫర్నీచర్ ఉందని, ఈ ప్రమాదంలో బ్యాంకుకు చెందిన ఫర్నీచర్తో పాటు బ్యాంకు లోన్లకు సంబంధించిన కీలకమైన ఫైళ్లు అంతా పూర్తిగా కాలిపోయినట్లు ఫైర్ సిబ్బంది వెల్లడించారు. విషయం తెలుసుకున్న బ్యాంకు అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు. ఆదివారం బ్యాంకుకు సెలవు కావడంతో బ్యాంకు ఆఫీసులో బ్యాంకు ఉద్యోగులు సిబ్బంది లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. వర్కింగ్ డే అయి ఉండే పెద్ద ప్రాణ నష్టం వాటిల్లి ఉండేదని ఫైర్ అధికారు,బ్యాంకు అధికారులు చెపుతున్నారు. అయితేప్రమాదానికి గల కారణాలు పూర్తి స్తాయిలో తెలియక పోయినప్పటికీ బ్యాంకులో షార్క్ సర్క్యూట్ వల్లనే అగ్నిప్రమాదం జరిగి ఉండవచ్చని అధికారులు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు.

## గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలి

### రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య...

సికింద్రాబాద్, మే 04 (వాయిస్ టుడే ప్రతినిది): గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలని రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య సూచించారు. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్ లో ఆదివారం విశ్వ హిందు మహా సంఘ్ తెలంగాణ విభాగం ఆధ్వర్యం లో రాష్ట్ర అధ్యక్షుడు వైభవ్ సూర్య , కార్యదర్శి డాక్టర్ సమత ఆధ్వర్యంలో గో మహా హారతి కార్యక్రమం ఘనంగా ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగింది. ఉదయం పబ్లిక్ గార్డెన్ ఆవరణలో గో వాక్ నిర్వహించారు. ఈ వాక్ లో పలువురు బుల్లితెర నటులు ప్రభాకర్ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గో హెూమం నిర్వహించారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య పాల్గొని గోవులకు ప్రత్యేక పూజలు చేసి హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవులను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉన్నది గోవులను అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలను తీసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలని ఆ దిశగా తన వంతు బాధ్యతగా మోడీతో చర్చించి రాజ్యసభలో మాట్లాడుతానని అన్నారు. ఆధ్యాత్మిక పాటలతో అహుతులను అలరించిన కీర్తన ఉమా భైరవి. గో మాత ను బ్రతికించాలంటూ నృత్య ప్రదర్శన లు జరిగాయి.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ మహాసంగ జాతీయ కన్వీనర్ మహంతి ముఖేష్ నాథ్, కో కన్వీనర్ లక్ష్మీ, డాక్టర్ సమత, గ్లోబల్ హిందూ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చంద్రశేఖర్ చౌహాన్ దైవజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు.




## అపర భగీరథుడు మహర్షి...

### రవీంద్ర భారతిలో ఘనంగా మహర్షి జయంతోత్సవం...

### హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి...

సికింద్రాబాద్, మే 04 (వాయిస్ టుడే ప్రతినిధి): 38 సంవత్సరాలు కఠోరమైన దీక్ష చేసి ఆకాశం నుండి భూమి పైకి నీటిని తెచ్చిన మహానీయుడు భగీరథ మహర్షి అని బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అన్నారు. మహర్షి జయంతి ఉత్సవం జరుపుకోవడం శుభసూచకమన్నారు. ఆదివారం రవీంద్రభారతిలో సగర భగీరథ మహర్షి జయంతి ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, కుందారం గణేష్ చారి, బాలగౌని బాలరాజ్ గౌడ్, సత్యం సాగర్, మారుతి సాగర్ ఉప్పల్ సాగర్ శేఖర్, మణి మంజరి సాగర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గణేష్ చారి మాట్లాడుతూ బీసీల అభివృద్ధి కోసం 42% రిజర్వేషన్లు ఏర్పాటు గురించి నిరంతరంగా కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ సేవలు బీసీ సమాజం మరవద్దని కోరారు. అదేవిధంగా ఆత్మ గౌరవ భవన నిర్మాణం కోసం బడ్జెట్ కేటాయించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. అనంతరం గణేష్ చారిని మంత్రి పొన్నం ప్రభాకర్ సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కులక చర్ల శ్రీనివాస్, వెంకన్న, ఎలికట్ట విజయ్ కుమార్ గౌడ్, లింగం గౌడ్, భాస్కర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## చెర్లపల్లి రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేసిన రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్

### మరమ్మతు పనులకు త్వరగా హాజరు కావాలని అధికారులకు ఆదేశం...

### దక్షిణ మధ్య రైల్వే ప్రయాణీకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత...



సికింద్రాబాద్, మే 04 (వాయిస్ టుడే ప్రతినిది): ఆకస్మికంగా వీచిన భారీ గాలులు, వర్షం కారణంగా చెర్లపల్లి రైల్వే స్టేషన్‌లో పోర్టికోలో ఫాల్స్ సీలింగ్ పడిపోయిన స్థలాన్ని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఆదివారం పరిశీలించారు. ఈ పర్యటన సందర్భంగా, దక్షిణ మధ్య రైల్వే చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ %ఎ% డిపార్ట్‌మెంట్ ఆఫ్ కన్స్ట్రక్షన్ వింగ్ ప్రిన్సిపల్ హెడ్ సత్య ప్రకాష్ లు జనరల్ మేనేజర్ కు రైల్వే స్టేషన్లో జరిగిన నష్టాన్ని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండటానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. ప్రతిస్పందనగా ప్రయాణీకుల భద్రతను నిర్ధారించడానికి ప్రధాన ప్రవేశ ద్వారం తెరవడానికి ముందు పోర్టికో యొక్క మిగిలిన ఫాల్స్ సీలింగ్ పై కప్పును యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కఠినమైన ఆదేశాలు ఇచ్చారు. అవసరమైన దిద్దుబాటు, కఠినమైన శిక్షా చర్యలు తీసుకోవడానికి వివరణాత్మక దర్యాప్తు నిర్వహించాలని చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ను ఆదేశించారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ప్రయాణీకుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని నొక్కి చెప్పారు. సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను తదనుగుణంగా మరమ్మతు పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగ్రవాల్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సత్య ప్రకాష్, సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్, ఇతర సీనియర్ రైల్వే సాంకేతిక అధికారులు ఉన్నారు. నిన్నటి సంఘటన సమయంలో, సంబంధిత రైల్వే అధికారులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఆ ప్రాంతాన్ని పరిరక్షించి తద్వారా ప్రయాణీకులకు ఎటువంటి గాయాలు కాకుండా చూసుకున్నారు. స్టేషన్‌కు వచ్చిన ప్రయాణీకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండటానికి అధికారులు పడిపోయిన పైకప్పు మెటీరియల్ ను ప్రత్యామ్నాయ ప్రవేశం / నిష్క్రమణ ద్వారా ప్రయాణికులను సముచితంగా నడిపించారు.

## పోస్టల్ శాఖలో పనిచేస్తున్న ఎస్సీ ఎస్టీ ఉద్యోగులందరూ ఐక్యంగా ఉండాలి

### జాతీయ ఎస్సీ కమిషన్ మాజీ సభ్యులు రాములు..




సికింద్రాబాద్ మే 04 (వాయిస్ టుడే ప్రతినిధి): పోస్టల్ శాఖలో పనిచేస్తున్న ఎస్సీ ఎస్టీ ఉద్యోగులందరూ ఐక్యంగా ఉంటేనే సమస్యలు త్వరితంగా పరిష్కారం అవుతాయని జాతీయ ఎస్సీ కమిషన్ మాజీ సభ్యులు కే రాములు అన్నారు. ఆదివారం ఆల్ ఇండియా పోస్టల్ ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ సర్కిల్ ఆధ్వర్యంలో పోస్టల్ ఆర్ ఎంఎస్,ఎంఎంఎస్ 4వ ద్వై వార్షిక రాష్ట్ర సదస్సు ఆర్టీసీ క్రాస్ రోడ్ లో తెలంగాణ సర్కిల్ కన్వీనర్ ఎ.ఎస్ చలపతి గిరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ పోస్టల్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ సమయపాలన పాటిస్తూ సంస్థ పురోభివృద్ధికి కృషి చేయాలని కోరారు. భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన రిజర్వేషన్లు ద్వారానే నేడు ఉద్యోగాలు పొందారని తెలిపారు.అంబేద్కర్ కేవలం దళితుల కోసమే కాకుండా కులం, ప్రాంతం, మతం తేడా లేకుండా ఎక్కడ సమస్యలు ఉన్న వాటి పరిష్కారానికి ఎంతో కృషి చేసిన మహానుభావుడు అని కొనియాడారు. ఆయన స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ పళనిరాజన్, రాజ్,ఎన్,రాజారత్నం,డాక్టర్ ఎం. ఆంజనేయులు,జి.నర్మద, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ కార్యాచరణ ప్రకటించిన ఉద్యోగ జేఏసీ

**ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం....**

**15న ప్రభుత్వ కార్యాలయాల్లో నల్ల బ్యాడ్జీలతో నిరసన...**

**జూన్ 9న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా...**

**తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల గెజిటెడ్ అధికారుల ఉపాధ్యాయుల కార్మికుల పెన్షనర్స్ ఐక్య కార్యాచరణ సమితి....**




సికింద్రాబాద్, మే 04 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యమ కార్యాచరణ ప్రకటించారు. రాష్ట్రం నూతన ప్రభుత్వం ఏర్పడి ఒకటిన్నర సంవత్సరాల కావస్తున్నా తమకు సంబంధించిన పెండింగ్ సమస్యలను నేటికీ పరిష్కరించక పోవడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల గెజిటెడ్ అధికారుల ఉపాధ్యాయుల కార్మికుల పెన్షనర్స్ ఐక్య కార్యాచరణ సమితి ఉద్యమ కార్యాచరణను ప్రకటించింది. ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల గెజిటెడ్ అధికారుల ఉపాధ్యాయుల కార్మికుల పెన్షనర్స్ ఐక్య కార్యాచరణ సమితి చైర్మన్ మారం జగదీశ్వర్ అధ్యక్షతన సదస్సు జరిగింది. సదస్సులో అందరి అభిప్రాయాలు, సూచనలు తీసుకున్న అనంతరం ప్రభుత్వంపై ఉద్యమ కార్యాచరణ ప్రకటించారు. 15 న రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాల వద్ద భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శనలు చేయాలని, అదే విధంగా జూన్ 9న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా చేపట్టారు నిర్ణయించారు. ప్రభుత్వం గనుక స్పందించకపోతే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పని వేళ్ళలో మాత్రమే పనిచేయడం, ప్రభుత్వ కార్యాలయం నుండి మానవహారాలు, సాంఘిక భోజనాలు చేయడం, పెండౌన్, సామూహిక సెలవులు పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. విస్తృత విశాల ఉద్యమాన్ని నిర్మించడానికి వెనుకాడే ప్రసక్తి లేదని, ప్రత్యక్ష కార్యచరణ ప్రకటించాల్సి వస్తుందని హెచ్చరించారు. తెలంగాణ సమాజం ఎల్లకాలం అణిచివేతను, సాచివేతను, అగచాట్లను, అవమాన పరిచిన చరిత్ర లేదని చైర్మన్ జగదీశ్వర్ అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగులకు సంబంధించిన అన్ని సమస్యల పరిష్కారం అవుతాయని భావించామని కాని అవి అపరిష్కృతం గానే మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో వాళ్ళు డిమాండ్లను ఆమోదించారు. యుద్ధ ప్రాతిపదికన పెండింగ్ బిల్స్ ను క్లియర్ చేయాలని, 5 డి ఎ లను వెంటనే విడుదల చేయాలనీ, ఉద్యోగుల (ఈహెచ్ఎస్) ఆరోగ్యం రక్షణ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలుచేయాలనీ, సి పి యస్ ను రద్దు చేయాలనీ, వేతన సవరణ కమిటీ నివేదికను వెంటనే తెప్పించుకుని 51% ఫిట్ మెంట్ తో అమలు చేయాలనీ,

స్థానికత ప్రాతిపదికగా అదనపు పోస్టులు సృష్టించి 317 జి ఓ ను అమలు చేయాలనీ, అన్ని ప్రభుత్వ శాఖలలో పదోన్నతుల కమిటీలను సకాలంలో ఏర్పాటు చేసి పదోన్నతులను ఇవ్వాలనీ, ఎన్నికల సమయంలో నిర్వహించిన బదిలీ చేసిన ఉద్యోగులను తిరిగి వారి పూర్వ స్థానాలకు చేర్చాలనీ, 2025 సంవత్సరానికి సాధారణ బదిలీలు మే, జూన్ లోనే చేయాలనీ సమావేశం డిమాండ్ చేసింది. ఈ సదస్సులో సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు, అదనపు కార్యదర్శి పి దామోదర్ రెడ్డి, కో చైర్మన్లు చావా రవి, రవీందర్ రెడ్డి, జి సదానందం గౌడ్, దాస్య నాయక్, తిరుపతి, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, లింగారెడ్డి, వైస్ చైర్మన్లు ఎస్ఏ హుసేని (ముజీబ్), చంద్రమోహన్, అంజిరెడ్డి, శ్రీధర్, నరహరి, చంద్రశేఖర్ గౌడ్, సత్యనారాయణ రెడ్డి, తిప్పర్తి యాదయ్య, దామోదర్ రెడ్డి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# బోనాలు.. ఆధ్యాత్మిక సంబరాలు

**సంస్కృతి సంప్రదాయాలకు మన పల్లెలు పట్టుగొమ్మలు...**

**కట్టమైసమ్మ దయతో ప్రజలంతా బాగుండాలి: నీలం మధు ముదిరాజ్**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: బోనాలు ఆధ్యాత్మిక సంబరాలని, పేద, ధనిక తేడా లేకుండా ఐక్యమత్యంతో పల్లెల్లో ఉత్సవాలు నిర్వహించుకోవడం సంతోషకరమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం తెల్లాపూర్ మున్సిపాలిటీ ఈదులనాగులపల్లి కట్టమైసమ్మ బోనాల ఉత్సవాలకు హాజరై అమ్మ వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ మన తెలంగాణ పల్లెల్లో గ్రామదేవతలు సంస్కృతి, సంప్రదాయలకు పట్టుగొమ్మలని, పెద్దల నుంచి వస్తున్న ఆచార వ్యవహారాలకు పెద్ద పీట వేస్తూ ఆధ్యాత్మిక ఉత్సవాలైన బోనాలు, జాతరలను ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. గ్రామాల్లో జరిగే ఆధ్యాత్మిక సంబరాలలో కులమత బేధాలు లేకుండా అందరూ కలిసికట్టుగా ఉత్సవాలను జరుపుకుంటారన్నారు. అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శంషాబాద్ రాజు,మాజీ సర్పంచ్ లింగం, మాజీ ఉప సర్పంచ్ విఠల్, అమర్,యాదగిరి,మల్లేష్, సుదర్శన్,సురేష్, లక్ష్మణ్,భాస్కర్, మధుసూదన్, జాతర నిర్వాహకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# తలసేమియాపై ఖమ్మంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం

తలసేమియా సికిల్ సెల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహణ TSCS, ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్, ఖమ్మం సహకారంతో తలసేమియా అవగాహన కార్యక్రమంలో పిల్లలకు, సమన్వయకర్తలకు సన్మానం. ప్రపంచ తలసేమియా దినోత్సవం సందర్భంగా, తలసేమియా సికిల్ సెల్ సొసైటీ ఖమ్మంలో అవగాహన మరియు సన్మాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో 15 మంది పిల్లలకు వారి ధైర్యం మరియు విజయాలకు గుర్తింపుగా ఎక్సలెన్సీ అవార్డులు అందజేశారు. అలాగే, స్వచ్ఛంద రక్తదాన శిబిరాల సమన్వయకర్తలందరినీ వారి అంకితభావ సేవలను గుర్తించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో 250 మందికి పైగా రోగులు, వారి కుటుంబ సభ్యులు, వైద్యులు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.



# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి ఆయువుపట్టు

**కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్దాం..**

**పార్టీని బలోపేతం చేద్దాం..**

**కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పార్టీ పెద్ద పీట..**

**రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో సత్తచాటాలి..**

**సంగారెడ్డిలో జిల్లా కార్యవర్గ సమావేశంలో నీలం మధు ముదిరాజ్..**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి ఆయువుపట్టని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం సంగారెడ్డిలోని ఒక ప్రైవేట్ హోటల్లో జిల్లా డీసీసీ ప్రెసిడెంట్, టీజీఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో మంత్రి దామోదర రాజనర్సింహ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా అబ్జర్వర్లు పరిగి ఎమ్మెల్యే రామమోహన్ రెడ్డి, దయాకర్, మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ చంద్రశేఖర్, స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డీ, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, నర్సాపూర్ ఇంచార్జ్ రాజిరెడ్డి గార్లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తూ సంక్షేమ పథకాల అమలు చేస్తుందని తెలిపారు. దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యలను సైతం పరిష్కరిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. తెలంగాణలో చేపట్టిన బీసీ కులగణన ను ఆదర్శంగా తీసుకొని దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేపట్టేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. బీసీ రిజర్వేషన్లతో పాటు ఎస్సీ వర్గీకరణ కు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మానం చేపట్టిన విషయాన్ని వారు గుర్తు చేశారు. దానికి తోడు ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలలో అనేక హామీలను ఇప్పటికే అమలు చేస్తున్నామని వివరించారు. ఈ విషయాలన్నీ క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకుని వెళ్లి పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకి పార్టీ గుర్తించి పెద్దపీట వేస్తుందని వారు భరోసా ఇచ్చారు. త్వరలో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు చేపట్టనున్న పార్టీ పదవులు భర్తీ లో కష్టపడ్డ కార్యకర్తలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని కార్యకర్తలకు భరోసా కల్పించారు,రానున్న స్థానిక ఎన్నికలలో కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉజ్వల్ రెడ్డి, కాట సుధా గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల,గ్రామ నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ ఆంజనేయ మున్నూరు కాపు పరపతి సంఘం సర్వసభ్య సమావేశం

హన్మకొండ ( వాయిస్ టుడే) మే 04: శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం లో ఆదివారం నాడు శ్రీ ఆంజనేయ మున్నూరు కాపు పరపతి సంఘం సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సర్వసభ్య సమావేశంలో నూతన తీర్మానాలు ప్రవేశ పెట్టడం జరిగింది. ప్రతి ఒక్క సభ్యునికి 10000 వేల రూపాయలు ఇవ్వాలని, అలాగే నూతనంగా 12 మంది కొత్త సభ్యులను తీసుకోవాలని తీర్మానించినారు. హనుమాన్ జయంతి ఉత్సవాల కొరకు ప్రతి సంవత్సరం 75,000 వేల రూపాయలు ఇవ్వాలని తీర్మానించినారు దేవాలయముకు చెల్లించే 30 రూపాయలను తీసివేయడం జరిగింది మే 2025 సంవత్సరం నుండి 2027 సంవత్సరం వరకు నూతన కార్య వర్గమును ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు కనుకుంట్ల రవికుమార్ ప్రధాన కార్యదర్శి తోట ప్రకాష్, కోశాధికారి కర్రు దశరథ్ కుమార్, ఆడిటర్ దేవలపల్లి సంపత్, కార్యవర్గ సభ్యులు సల్ల జనార్ధన్,కొంద్ర సతీష్ కుమార్,లను ఈ సమావేశం లో నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల ఇన్చార్జిగా గందె కృష్ణ వ్యవరించారు. ఈ సమావేశం లో పరపతి సంఘం గౌరవ సభ్యులు పాల్గొన్నారు





# మున్నూరు కాపు కులస్తుల సంక్షేమానికి కృషి

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్చెరు: ప్రస్తుత సమాజంలో కుల సంఘాల పాత్ర గణనీయంగా పెరిగిందని.. నియోజకవర్గంలోని అన్ని కుల సంఘాల అభివృద్ధికి పక్షపాతం లేకుండా సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మున్నూరు కాపు సంఘం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన.. పటాన్చెరు పట్టణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. పటాన్చెరు పట్టణంలో మెజార్టీ కుల సంఘాల భవనాల నిర్మాణాలకు సొంత నిధులను సైతం అందించడం జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తులను వారికి అండగా నిలుస్తామని తెలిపారు. కులం అంటేనే బలమని.. వారి వారి కులాలలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారి అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆడపిల్ల పెళ్లిళ్లకు.. మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ నిర్ణయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి కులంలోనూ వర్గాలు సహజమని.. అందర్నీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, ఆదర్శ్ రెడ్డి, నర్రా బిక్షపతి, సంఘం నూతన అధ్యక్షులు బోజయ్య, ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# ఐలాపూర్ మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

అమీన్పూర్: అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ఐలాపూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి, శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రజా ప్రతినిధులు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు మల్లేష్, కృష్ణ, రాజు, ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# ఎన్ ఎఫ్ ఎచ్ సి క్యాంప్‌ను సందర్శించిన చైల్డ్ వెల్ఫేర్ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్

ఉమ్మడి వరంగల్ ( వాయిస్ టుడే ) మే 04 : ఇనుగుర్తి మండలం చీన్య తండ లో NFHC వారు ఏర్పాటుచేసిన సమ్మర్ ఫ్రీ సమ్మర్ లెర్నింగ్ స్కూల్ ను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తండాలో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగిన జయకృష్ణ ,మోహన్ లను అభినందిస్తూ బ్యాక్ టు సొసైటీ సిద్ధాంతాన్ని దృష్టిలో పెట్టుకొని తండావాసులకు ఇంగ్లీషు, లెక్కలు, కంప్యూటర్, ఆటలు కాంపిటీటివ్ ఎగ్జామ్స్ పై నెల పదిహేను రోజులపాటు ఉచితంగా తర్ఫీదు నివ్వడం అభినందనీయమని, అదే విధంగా సమ్మర్ క్యాంపునకు హాజరయ్యే విద్యార్థినుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సంబంధిత పోలీసు, రెవెన్యూ, విద్యాశాఖ మండల అధికారులు తరచూ క్యాంపును సందర్శించి అమ్మాయిల రక్షణ సంరక్షణ పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వరంగల్ కు చెందిన రామకృష్ణ సేవా సమితి అధినేత, ప్రముఖ న్యాయవాది సౌమిత్రి లక్ష్మీనాచారీ మాట్లాడుతూ మానవీయ విలువలు, సంస్కార దృక్పదాలు, ప్రకృతి పరిరక్షణ తదితర అంశాలపై సోదాహరణంగా విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు 3000 రూపాయల విలువగల ప్రముఖ వ్యక్తుల జీవిత చరిత్రలతో కూడిన పుస్తకాలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సెంటర్ కు చెందిన విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనాథ్, భారతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ ఆడే రాజేంద్రప్రసాద్,ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ లతోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉభయ జిల్లాల ప్రజావాణిని పార్లమెంట్‌లో వినిపిస్తున్నా.. : ఎంపీ రఘురాం రెడ్డి

ఖమ్మం , మే 4 : ఉభయ జిల్లాల్లో విస్తరించి ఉన్న తన పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఖమ్మం నియోజకవర్గ స్థాయి పాత్రికేయుల ఆత్మీయ సమావేశానికి హాజరై..జర్నలిస్టులతో ఆత్మీయంగా మాట్లాడుతూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. వారితో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడారు.

తమది మొదట్నుంచీ ప్రజలతో ముడిపడిన జీవితమని, మున్నేరు వరదల ప్రభావమప్పుడు కరుణగిరి, బొక్కల గడ్డ, జలగం నగర్, ఖమ్మం రూరల్ మండలాల్లోని గ్రామాల్లో విస్తృతంగా సహాయక చర్యలు చేపట్టానని, 50 సార్లకు పైగా కలెక్టర్ తో చర్చించానని గుర్తు చేశారు. ప్రజలకు నిత్యావసర సరుకులు, గ్యాస్ స్టవ్ లు, దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేసినట్లు తెలిపారు.



**దంసలాపురం అండర్ పాస్ కోసం కృషి..**

జిల్లా అభివృద్ధి లక్ష్యంగా జాతీయ రహదారులు, సర్వీస్ రోడ్లు, అండర్ పాసుల రూపకల్పనకు కృషి చేసినట్లు చెప్పారు. కేంద్ర రాష్ట్ర అధికారులతో సమన్వయం చేసుకుంటూ.. ఇటీవలే పొన్నెకల్లు నుంచి దంసలాపురం వరకు సర్వీస్ రోడ్డు, అండర్ పాస్ మంజూరు చేయించినట్లు వివరించారు. కొత్తగూడెం ఎయిర్ పోర్టు అంశంపై కదలిక తెచ్చాం.. రైల్వే లైన్ అలైన్ మెంట్ మార్పించాం..

కొత్తగూడెం విమానాశ్రయానికి సంబంధించి పార్లమెంటులో 377 నిబంధన కింద మాట్లాడినట్లు తెలిపారు. కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో 8సార్లు బేటి అయ్యి కదలిక తీసుకొచ్చానని అన్నారు. ఎయిర్పోర్ట్ అథారిటీ నుంచి ప్రత్యేక బృందం వచ్చి.. 950 ఎకరాల సర్వే చేసిందని వివరించారు. పాలేరు నియోజకవర్గంలోని అత్యంత ఖరీదైన భూముల్లోంచి రైల్వే లైన్ వెళ్తే.. రైతులు తీవ్రంగా నష్టపోను%శీ% డడంతో రైల్వే జీఎం, కేంద్ర రైల్వే శాఖ మంత్రిని పలు మార్లు కలిసి ప్రత్యామ్నాయంగా పాపటపల్లి వెన్నారం, వయా మన్నెగూడెం మరిపెడ రైల్వే లైను సూచించినట్లు తెలిపారు.

**పులి గుండాలలో ఎకో టూరిజం పార్క్ కోసం సీఎం దృష్టికి..**

తల్లాడ రేంజ్ పరిధి కనక గిరి అడవుల్లో పులి గుండాల ఎకో టూరిజం పార్కు కోసం కృషి చేస్తున్నట్లు ఎంపీ తెలిపారు. జిల్లాకు సంబంధించి అనేక అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.

**జర్నలిస్టుల పాత్ర ఎనలేనిది..**

తాను పోటీ చేసినప్పటి నుంచి... అఖండ విజయంలో, ఈరోజు వరకు ప్రజా సంబంధాలలో, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో.. మీడియా పాత్రికేయుల పాత్ర వినలేనిదని అన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, రైల్వే రాయితీ పాసుల గురించి పత్రికేయులు వివరించగా.. కచ్చితంగా తన వైపు నుంచి పూర్తి సహకారం ఉంటుందని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో.. ఖమ్మం నగరం, నియోజకవర్గ పరిధిలోని మీడియా పాత్రికేయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మెడికవర్ హాస్పిటల్‌లో ఆధునిక వైద్య పరిజ్ఞానంపై మెగా సిఎంఈ కార్యక్రమం

వరంగల్ ( వాయిస్ టుడే ) మే 04 : మెడికవర్ హాస్పిటల్స్, వరంగల్ వారి మెగా కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్ (సి ఎం ఈ) కార్యక్రమాన్ని ఆదివారం నగరంలోని హంటర్ రోడ్ లోనీ కోడం కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్య నిపుణులు, స్పెషలిస్టులు మరియు వైద్య రంగంలో పనిచేస్తున్నవారు హాజరై, వైద్య రంగంలో తాజా అభివృద్ధులు, ఆధునిక సాంకేతికతలపై తమ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం ఆక్యూట్ స్ట్రోక్ ప్రోటోకాల్స్, పల్మనాలజీలో క్రయోథెరపీ, రోబోటిక్ హృదయ శస్త్ర చికిత్స, సెప్సిస్ మేనేజ్‌మెంట్ వంటి ముఖ్యమైన అంశాలపై విశేషమైన సెషన్లు నిర్వహించారు. ఈ సెషన్లలో నిపుణులు తమ క్లినికల్ అనుభవాలను పంచుకున్నారు. మెడికవర్ హాస్పిటల్స్, నిరంతర వైద్య విద్య మరియు ఉత్తమ ఆరోగ్య సేవలందించడంలో తన కట్టుబాటును మరోసారి నిరూపించుకుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షఫీ, కార్డియాలజిస్ట్, డాక్టర్ ఆర్ శ్రావణ్, కార్డియాలజిస్ట్, డాక్టర్ సునీల్, సర్జికల్ గ్యాస్ట్రో, డాక్టర్ ప్రదీప్ విట్ట, న్యూరో సర్జన్, డాక్టర్ పూర్ణచంద్, పల్మలోజిస్ట్, డాక్టర్ లక్ష్మి దీపక్ నాగూర్, క్రిటికల్ కేర్, ఐ యం ఏ అధ్యక్షులు డాక్టర్ కే నాగార్జున రెడ్డి, డాక్టర్ అల్లాడి సృజన్, కన్సల్టెంట్ కార్డియోథోరాసిక్ అండ్ వాస్క్యులర్ సర్జన్ ఇక ప్రియాంక, కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్, మెడికవర్ హాస్పిటల్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మహేష్ డిగ్లోకర్, మార్కెటింగ్ హెడ్ హరినాథ్ గుప్తా, మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## నర్సంపేట మార్కెట్ యార్డ్‌ను సందర్శించిన... జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ( వాయిస్ టుడే ) మే 04 : నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో గల పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సత్య శారదా ఆదివారం పరిశీలించారు. ఇటీవల అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసినట్లు తెలిపిన నేపథ్యంలో, మార్కెట్‌లో అధికారులు, రైతులు తీసుకుంటున్న జాగ్రత్తలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "అకాల వర్షాల ప్రభావం నుంచి ధాన్యాన్ని రక్షించేందుకు రైతులు టార్పాలిన్ కప్పి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి, పాడి క్లీనర్ ద్వారా శుభ్రపరచి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రాల నిర్వహణ, సిబ్బంది పనితీరు, ధాన్యం నాణ్యత, రైతుల అవసరాలు, డబ్బు చెల్లింపులు తదితర అంశాలను పరిశీలించారు.

ధాన్యాన్ని వేగవంతంగా మిల్లులకు తరలించాలని అధికారుల కలెక్టర్ ఆదేశించారు. కేంద్రాలలో ప్యాడి క్లీనర్ లు, గన్ని బ్యాగులు, తాగునీరును అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం రవాణాకు సరిపడా వాహనాలను, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంటనే జరిగేలా అవసరమైన హమాలీలను సమకూర్చుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యేవిధంగా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, ఆర్డీఓ ఉమారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, కార్యదర్శి జి.రెడ్డి, తహసీల్దార్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



## తిరుమల రెసిడెన్సీ నూతన కార్యవర్గ ఎన్నిక

హన్మకొండ ( వాయిస్ టుడే ) మే 04 : నగరం లోని నయీమ్ నగర్ లోని తిరుమల రెసిడెన్సి యాజమాన్య సభ్యుల సమావేశం ఆదివారం రోజు నిర్వహించారు. ఈ సమావేశం లో వచ్చే రెండు సంవత్సరాల కలపరిమితికి సంబంధించి నూతన కార్యవర్గాన్ని సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు రమేష్ బాబు మాట్లాడుతూ రెసిడెన్సీ యాజమాన్య సభ్యుల సమావేశాన్ని నిర్వహించి రెండు సంవత్సరాల కాలపరిమితికి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా జరిగినదనీ తెలిపారు. నూతన కార్యవర్గం లో అధ్యక్షులుగా ఎస్ రమేష్ బాబు కార్యదర్శి కే.అవినాష్ కోశాధికారి జి.సాంబశివయ్య ను ఫస్ట్ ఫ్లోర్ ఇంచార్జి గా, సదానందం (2 )సిఎచ్ సురేష్ (3) బి.పున్నంచందర్ (4)రవిందర్ (5) కే .సత్యప్రకాశ్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో జరిగే రెసిడెన్సీలో నిర్వహించే పండుగలకు వివిధ కార్యక్రమాలకు రెసిడెన్సి వాసులంతా పరస్పరం సహకరించుకోని ఘనంగా నిర్వహించుకోవాలన్నరు.

## ప్రతి రైతుకు ఐడి కార్డు నమోదు కార్యక్రమం

### రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి : మండల వ్యవసాయశాఖ అధికారి వేణు యాదవ్



ముదిగొండ మండలం మే 4 వాయిస్ టుడే : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఫార్మర్ ఐడీ' ప్రాజెక్టు అమలుకు ముదిగొండ మండలం సిద్ధమైంది ఈ ప్రాజెక్టు కింద ప్రతీ రైతుకు 11 నంబర్ల యూనిక్ ఐడీ కేటాయించి.. వారికి ఉన్న భూమి రకం, సాగు, వ్యక్తిగత వివరాలను డిజిటల్ రూపంలో ప్రభుత్వం నమోదు చేయనుంది. ఇప్పటికే అగ్రికల్చర్ ఎక్స్టె న్షన్ ఆఫీసర్లు (ఏఈఓ)లకు శిక్షణ ఇచ్చిన ప్రభుత్వం మే 5 నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించనుందని ముదిగొండ మండల వ్యవసాయశాఖ అధికారి వేణు యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని సోమవారం నేడే శ్రీకారం చుడుతున్నట్లు ఈ నెల పూర్తి అయ్యే వరకు రైతులందరూ తప్పకుండా నమోదు చేసుకోవాలని దీనికి గాను రైతు ఆధార్ కార్డు,పట్టాదారు పాసు బుక్ జిరాక్స్ లు ఆధార్ కార్డుకు లింక్ అయిన సెల్ నెంబర్ తీసుకొని ఈ మూడు తీసుకుని మండల పరిధిలోని 7 రైతు వేదికలు పమ్మి,చిరుమర్రి,మాదాపురం, బానాపురం, వల్లభి,వనం వారి కిస్టాపురం రైతు వేదికలలో నిర్వహిస్తున్నట్లు రైతులు అందరూ సహకరించి తప్పని సరిగా నమోదు చేసుకోవాలన్నారు.



## నీట్ యాజీ పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ డి జానకి

వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా మే 4: (మహబూబ్నగర్ టౌన్) నీట్ (యూజీ) పరీక్షల సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణంలోని ఎం వి ఎస్ డిగ్రీ కళాశాల మరియు ఎన్ టి ఎన్ టి ఆర్ డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్త్ ఏర్పాట్లను జిల్లా పోలీసు అధికారి డి. జానకి, ఐపీఎస్ స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు" తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకు ప్రత్యేక ట్రాఫిక్ సిబ్బందిని నియమించామని చెప్పారు. కేంద్రాల వద్ద శాంతి భద్రతలు కాపాడేందుకు అవసరమైన పోలీస్ సిబ్బందిని మోహరించామని వెల్లడించారు.అంతేగాక, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు నిర్భయంగా పరీక్షలకు హాజరయ్యేలా పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు.



## పగిలిన డ్రైనేజ్ పైప్ లైన్లు.. దుర్వాసన తట్టుకోలేక అవస్థలు పడ్డ ప్రజలు



చేవెళ్ల..మే 4(వాయిస్ టుడే)శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని కూరగాయల మార్కెట్లో డ్రైనేజ్ పైప్ లైన్ లీక్ అయ్యి, అందులోని మురుగు నీరు బయటకు ఉబికి వచ్చి మార్కెట్ రోడ్డు మీద పారాయి. ఆ డ్రైనేజీ పైపులైన్లకు, సులబ్ కాంప్లెక్స్ నీరు రెండు కలవడం వలన రోడ్లపై దుర్వాసన భరితమైన నీళ్లు పారడంతో స్థానిక వ్యాపారస్తులు, పాదాచారులు, కూరగాయల వ్యాపారస్తులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గత పది రోజుల్లో మూడు సార్లు ఈ నీరు బయటకు వచ్చింది. కూరగాయల మార్కెట్ లోని మురుగంత ఈ పైపులైన్లో కలవడం వలన మాటిమాటికి పైపులైన్లు జామై నీరు బయటికి వస్తుంది. ఆ పైపులైన్ లో నీరు మామూలు నీరు అయితే పర్వాలేదు గాని, సులబ్ కాంప్లెక్స్ లో నీరు కలవడం వలన దుర్గంధ వాసన బయటకు రావడం జరుగుతుంది. వాసన భరించలేక వ్యాపారస్తులు వ్యాపారాలు చేయలేకపోతున్నారు. వెంటనే మునిసిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## బీసీల హక్కులను అణిచివేయడం బీసీల రిజర్వేషన్లు అనిచివేయడమే కాంగ్రెస్ చరిత్ర!

### బిజెపి మండల అధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్



భీమదేవరపల్లి, మే 4,( వాయిస్ టుడే ప్రతినిధి ) భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముల్కనూర్ అంబేద్కర్ సర్కిల్ లో నరేంద్ర మోడీ బీసీ కులగణన జనగణన చేసిన సందర్భంగా మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కీ పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ దేశం లో చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని మించిన నాయకుడు లేరు! మోదీ కేంద్ర క్యాబినెట్ లో కులగణన జనగణన చెపెట్టేందుకు ఆమోదం చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీ గారికి కృతజ్ఞతలు తెలియజేసి

60.ఏండ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఏనాడు దేశంలో కుల గణన చేపట్టలేదు. బీసీల హక్కులను కాలరాయడం. బీసీల హక్కులను అణిచివేయడం. బీసీల రిజర్వేషన్లు అనిచివేయడమే కాంగ్రెస్ చరిత్ర!. కానీ నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశంలో ఉన్న కులాల లెక్కలను జనాభా లెక్కలను తేల్చేందుకు కేంద్ర క్యాబినెట్ లో కులగణన - జనగణన చేసేందుకు ఆమోదం తెలిపి సంచలన నిర్ణయాలు తీసుకొని 78.ఏండ్ల స్వతంత్ర భారత్ లో రాజ్యాంగంలో దక్కవలిసిన కులాల ప్రాతిపదికన వాటా అట్టడుగు స్థాయి నోచుకోని అనేక చిరు కులాల గణనను లెక్కించి వారికి దక్కవలిసిన హక్కులను కట్టబెట్టేందుకు తీసుకొన్న చారిత్రాత్మక నిర్ణయం ప్రధాని నరేంద్ర మోదీ గారికి దేశంలోని సంపన్న వర్గాల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్, జిల్లా నాయకులు ఊస కోయిల కిషన్ మండల నాయకులు దొంగల వేణు, సిద్ధమల్ల రమేష్, గంప సురేష్. కంకల సదానందం. మహిళా మోర్చా నాయకురాలు అంబిర్ కవిత, ములుగు సంపత్, అయితే సాయి, దొంగల రాణా ప్రతాప్, కాలేరు వికాస్, ముద్దసాని వీరన్న, బొల్లంపల్లి శ్యామ్ గద్ద రాజేందర్, సింగం రాజేందర్, రచ్చ జ్ఞానేశ్వర్, బైక్ అని అఖిల్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు

## ఇస్లామిక్ లౌకిక విద్యలకు పాటుపడిన దార్శనికుడు వస్తానవి

### బి హాఫిజ్ మహమ్మద్.





ఖమ్మం, మే 4 ( వాయిస్ టుడే ) దేశంలో ముస్లిం మైనార్టీల విద్యార్థులకు ఇస్లామిక్ కార్మిక విద్యతో పటు లౌకిక విద్యలు కూడా అవసరమని దశాబ్దాల కిందటే గుర్తించి , అందుకు అవసరమైన పునాదులను వేసిన దార్శనికుడు మౌలానా గులాం మొహమ్మద్ మస్తానవి... ఆయన మరణం ఇస్లామిక్ , లౌకిక విద్యలకు విఘాతం అని ఇమామే ఖతిబ్ జైనుల్ ఆ బి దిన్ హాఫిజ్ మహమ్మద్ జవ్వాద్ అహ్మద్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మృతి అత్యంత విచారకర విషయమని , ఇస్లామిక్ లౌకిక విద్యలకు ప్రోత్సాహం కల్పించి, ఎందరో స్కాలర్లను తీర్చిదిద్దిన మహనీయుడు వస్తానవి లోన్ టు తీర్చలేనిదని ఆయన మృతికి తీవ్ర సంతాపం , కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. మహారాష్ట్ర అక్కల్ కువా ప్రాంతంలో కేవలం ఒక టీచర్ , ఆరుగురు విద్యార్థుల తో ఆయన ప్రారంభించిన జామే ఇస్లామియా ఇషాతుల్ ఉలూమ్ ప్రస్తుతం 12 వేల విద్యార్థులకు ఇస్లామిక్ , లౌకిక విద్యలకు కేంద్రంగా మారిందని తెలిపారు. దేశంలో ప్రముఖులలో ఆయన ఒకడని ఆయన మరణ వార్త దేశంలోని ఇస్లామిక్ విద్యతోపాటు లౌకిక విద్యలను అభ్యసించే వారందరికీ విషాదకరమని చెప్పారు. ఈరోజు రాత్రి ఆయన అంత్యక్రియలు జరగనున్నాయని ప్రకటించారు.

# దేశానికే రోల్ మోడల్‌గా కులగణన

### దేశంలో ఎక్కడ లేని విధంగా కులగనన చేపట్టిన రాష్ట్రం తెలంగాణ..

### సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన జువ్వాడి నర్సింగరావు...



మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి మే4: దేశానికే రోల్ మోడల్ గా మన కులగనన నిలిచిందని,దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కులగనన చేపట్టడంతోనే దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టెందుకు ముందుకు వచ్చారని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను ఆయన పంపిణి చేశారు.

మెటుపల్లి పట్టణ, మండలంకు 18 మందికి7.28లక్షలు మంజూరు కాగా సంబంధిత చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జువ్వడి నర్సింగరావు మాట్లాడుతూ........... గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్రం లో అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. సీఎం సహాయ నిధి పేద ప్రజలకు ఎంతో అండగా నిలుస్తుంది అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు కోరుట్ల నియోజకవర్గంలో దాదాపుగా మూడు కోట్ల వరకు సీఎం సహాయం చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. నిరుపేదలకు పక్క ఇండ్లు నిర్మించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ పథకం ప్రవేశపెట్టిందని ఇందులో భాగంగా ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షల సహాయం అందిస్తుందన్నారు. కోరుట్ల నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఇందులో కోరుట్ల పట్టణంకు 620, మెటుపల్లి పట్టణం కు 560, నియోజకవర్గంలోని మిగతా గ్రామాలకు 20 నుండి 30 ఇళ్ల వరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇల్లు కట్టించడంలో పూర్తి విఫలమైందని విమర్శించారు. అడపదడప డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించి చేతులు దులుపుకున్నారే తప్ప పేదలకు పక్క ఇండ్లు నిర్మించలేదని అన్నారు.

చెప్పిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసిందన్నారు. ప్రభుత్వం ప్రాణాలికబద్ధంగా పథకాలు ప్రవేశపెడుతుంటే జీవించుకోలేని ప్రతిపక్షాలు రాదంతం చేయడం సమంజసం కాదన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పనే ధ్యేయంగా రాజీవ్ యువ వికాస్ పథకం ప్రవేశపెట్టిందన్నారు. దీంతో ప్రతి నిరుద్యోగికి ఉపాధి అవకాశం లభించి ఆర్థికంగా అభివృద్ధి చెందుతారాన్నారు. పథకాల అమలు కొద్దిగా ఆలస్యం జరిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి,మెటుపల్లి మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు చెర్లపల్లి రాజేశ్వర్ గౌడ్,యమ రాజయ్య, భరత్, రవీందర్,జాకీర్,రాజేందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ సీనియర్ నాయకుడు ఆళ్ల గురు ప్రసాద్‌రావు మృతికి సిపిఎం సంతాపం

### నివాళులర్పించిన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు రేపాకుల శ్రీనివాస్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే4: ప్రముఖ న్యాయవాది సిపిఐ సీనియర్ నాయకులు ఆళ్ల గురు ప్రసాద్ రావు మృతికి సిపిఎం జిల్లా కమిటీ సంతాపం తెలియజేసింది. గురు ప్రసాద్ రావు భౌతిక కాయానికి పూలమాలవేసి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సంతప సభలో ఆయన మాట్లాడుతూ న్యాయవాదిగా పేదల పక్షాన పని చేశాడని ఆయన కొనియాడారు. సిపిఐ రాష్ట్ర నాయకులు పనిచేస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించడంలో కీలకపాత్ర పోషించారని ఆయన అన్నారు. గిరి ప్రసాద్ రావు మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి పేదలకు నష్టమని ఆయన అన్నారు.నివాళులర్పించిన వారిలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ నాయకులు రామ్ చరణ్ ఉప్పెర్ల ప్రశాంత్ ఉన్నారు.



## ట్యాబ్ అందించిన చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం

వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ఒగ్గు రజిత -బాలరాజు యాదవ్ ల కూతురు ఒగ్గు శ్రీనిధి యాదవ్ ఇటీవల వెలువడిన ఇంటర్ మొదటి సంవత్సరం బై పి సి లో 435/440 మార్కులతో రాష్ట్ర స్థాయిలో నాలుగో ర్యాంక్ సాధించగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రోత్సాహకంగా ఇచ్చిన ట్యాబ్ ను ఆదివారం ఎల్లారెడ్డిపేట లో గల శ్రీనిధి యాదవ్ ఇంటికి వెళ్లి చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం శ్రీనిధి యాదవ్ కు అందజేశారు. ట్యాబ్ ను సద్వినియోగం చేసుకుని నీట్ లో మంచి ర్యాంక్ సాధించి భవిష్యత్ లో మంచి డాక్టర్ గా పేరు పొందాలని ఆయన ఆశీర్వదించారు.చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం వెంట లయన్స్ క్లబ్ మెంబర్ నాయిని భాస్కర్ రెడ్డి ఉన్నారు. తమ కూతురు కు ట్యాబ్ ప్రోత్సాహకంగా ఇచ్చిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు, ట్యాబ్ అందించిన చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం కు శ్రీనిధి యాదవ్ తో పాటు ఆమె తల్లిదండ్రులు ఒగ్గు రజిత యాదవ్ - ఒగ్గు బాలరాజు యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.

## రాజ్యాంగబద్ధ నిర్ణయాలను స్వాగతిద్దాం

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

హుజూర్నగర్ మే 4 (వాయిస్ టుడే ప్రతినిధి) భారత ప్రభుత్వం తీసుకునే రాజ్యాంగబద్ధ నిర్ణయాలను స్వాగతిద్దామని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యవస్థను నష్టపరిచే భావజాలాన్ని వామపక్ష పార్టీ సమర్థించదన్నారు. ఉగ్రవాద దాడులను అన్ని పక్షాల లాగానే మానవతా వాదానికి వ్యతిరేకమైన హింసను ఖండిస్తున్నట్లు తెలిపారు. తుపాకుల ద్వారానే చరిత్ర మారుతుందనే సిద్ధాంతానికి మేము వ్యతిరేకం అన్నారు. ప్రతి విషయానికి చర్చల ద్వారానే పరిష్కారం లభిస్తుందని సిపిఐ నమ్ముతుందన్నారు. కర్రే గుట్ట ఆపరేషన్ ను వెంటనే నిలుపుదల చేయాలని, అక్కడున్న మావోయిస్టులతో శాంతియుతంగా చర్చలు జరిపి కేంద్ర ప్రభుత్వం ఎన్ కౌంటర్లను నివారించాలని కోరారు. ఈ సమయంలో మావోయిస్టుల కూడా చట్టపరంగా ఉద్యమాలు చేసి ప్రజల్లో మార్పు తీసుకొచ్చేందుకు ప్రయత్నిద్దామని పిలుపునిస్తున్నట్లు తెలిపారు. భారత్ పాకిస్తాన్ల మధ్య ఉన్నది హిందూ ముస్లింల సమస్య కాదని, ఉగ్రవాద సమస్యను అలా చూడవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ, ఎన్నికల హామీలను సక్రమంగా అమలు చేసేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్యపద్మ, ప్రియదర్శిని విద్యాసంస్థల చైర్మన్ పశ్య శ్రీనివాసరెడ్డి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాంతయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజయ్ నాయక్, మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన,సిపిఐ జిల్లా ప్రధాన ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొడ్డ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట బిజెపి మండల అధ్యక్షుడిగా రేపాక రామచంద్రారెడ్డి



వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా : ఎల్లారెడ్డిపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షునిగా రేపాక రామచంద్రారెడ్డి నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన లిస్టులో ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షునిగా పదిర గ్రామానికి చెందిన రేపాక రామచంద్రారెడ్డి పేరును ఖరారు చేస్తూ విడుదల చేశారు. ఎల్లారెడ్డిపేట మండలం నుంచి 22 మంది అధ్యక్ష పదవి గురించి దరఖాస్తులు పెట్టుకున్నారు. అందులోనుండి రేపాక రామచంద్రారెడ్డికి పదవి వరించింది. తనపై సుమారు 22 కేసులు, ఆర్ఎస్ఎస్ నేపథ్యం, 12 సంవత్సరాల నుంచి పార్టీలో వివిధ హోదాల్లో పనిచేస్తూ వచ్చారు. పార్టీ తనను గుర్తించి పదవి ఇచ్చేందుకు సహకరించిన ఎంపీ, రాష్ట్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రేపాక రామచంద్రారెడ్డికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



## ఆలయ పనులను పరిశీలించిన శంకర్‌పల్లి మండలం కురుమ సంఘం అధ్యక్షుడు వెంకటేష్

చేవెళ్ల..మే4(వాయిస్ టుడే)శంకర్‌పల్లి మండలం పరిధిలోని కొండకల్ గ్రామంలో నూతనంగా బీరప్ప ఆలయాన్ని నిర్మిస్తున్న,ఆలయ నిర్మాణం కొరకు సంఘం ఆధ్వర్యంలో స్లాబు వేయడం జరిగింది. ఆలయ నిర్మాణ పనులను మండల కురుమ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటేష్ పరిశీలించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## హుజూర్నగర్‌లో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు పోటీలు ప్రారంభం



హుజూర్నగర్ మే 4 (వాయిస్ టుడే ప్రతినిధి) సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ పట్టణంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ధారా రాంబాబు మెమోరియల్ రెండు తెలుగు రాష్ట్ర ల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఆదివారం ఎన్ఎస్పి క్యాంప్ పాఠశాల గ్రౌండ్లో హుజూర్నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది సాముల రాంరెడ్డి ప్రారంభించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు, పట్టణ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్ ముఖ్య అతిథులుగా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ముందుగా రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు అనంతరం ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు దివంగత ధారా రాంబాబుకు ఘనమైన నివాళులర్పించారు ఈ సందర్భంగా హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు బౌలింగ్ చేయగా న్యాయవాది బార్ అసోసియేషన్ అధ్యక్షులు రామ్ రెడ్డి బ్యాటింగ్ చేశారు. అనంతరం సీనియర్ క్రీడాకారుడు దొంతగాని రాజా రమేష్ అధ్యక్షతన జరిగిన రాంబాబు సంస్మరణ సభలో మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, సిఐ చరమంద రాజు మాట్లాడుతూ క్రీడలు ప్రతి ఒక్కరికి మానసిక ఉల్లాసంతో పాటు శారీర దృఢత్వానికి పాటుపడతాయని అన్నారు. పాతకాలంలో చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించేవారని నేడు ఆ పరిస్థితి లేకుండా పోయిందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. నేటి తరం పిల్లలు చదువుల పట్ల శ్రద్ధ వహిస్తూ ఆటలకు దూరంగా ఉంటున్నారని చదువులతో పాటు ఆటలు కూడా ముఖ్యమని ప్రతి ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలకు నేర్పాలని తెలిపారు. సమాజంలో మంచి గుర్తింపు పేరు ప్రతిష్టలు రావాలంటే ఆటలు దోహదం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రికెట్ క్రీడాకారులు బొప్పన వెంకటేశ్వర్లు, గొంగటి మధుసూదన్ రెడ్డి, మా భాష, బెల్లంకొండ ఉపేందర్, దేవిశెట్టి రవి, పండ్ల హుస్సేన్ గౌడ్, కుక్కడపు నరసింహారావు, క్రికెట్ కోచ్ కాజా, మోహన్ రావు, నున్న రామారావు, సరికొండ గణపతి రాజు, ఆర్గనైజర్స్ రజాలి బాబా, గొల్లగోపు నవీన్, కర్నే కృష్ణ క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జేజమ్మ డీ.కే అరుణమా ఎంపీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి



మక్తల్ మే04 వాయిస్ టుడే ప్రతినిధి: నారాయణపేట జిల్లాలోని శిశుమందిర్ మందిర్ ఆవరణలో జిల్లా అధ్యక్షుడు శ్రీ సత్య యాదవ్ గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన శ్రీమతి డీకే అరుణమ్మ గారి పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొని శు భాకాంషలు తెలిపిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి గారు, అనంతరం రక్తదాన శిభిరంలో పాల్గొని రక్తదానం చేసారు. ఇట్టి కార్యక్రమంలో పెద్దఎత్తున బీజేపీ కార్యకర్తలు,మండల అధ్యక్షులు,జిల్లా మరియు రాష్ట్ర నాయకులూ పాల్గొని జేజమ్మగారికి పుట్టిన రోజు శుభాకాంషలు తెలిపి, రక్త దానం చేసారు.

## మండల అభివృద్ధికి నిధులు కేటాయించాలి



పాలేరు, మే 4 (వాయిస్ టుడే ): తిరుమలాయపాలెం మండల కేంద్ర అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను కోరారు. ఆదివారం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డినిసిపిఎం ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనకు మండల అభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయించాలని కోరుతూ..మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని,మండల ప్రజాపరిషత్ అభివృద్ధి కార్యాలయం కాలనీ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని, ఐటిఐ కాలేజీ ఏర్పాటు చేయాలని,మాతా శిశు వు కేంద్ర ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని,ఎస్సీ గురుకులకు సొంత భవనం మంజూరు చేయాలని,సంతకు రెండు ఎకరాల సొంత స్థలం కేటాయించాలని, పబ్లిక్ టాయిలెట్ ఏర్పాటు చేయాలని, అర్హులైన పేదలందరికీ ఇండ్లు మంజూరు చేయాలని, మండలంలో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని విన్నవించారు.వెంటనే స్పందించిన ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ... సెంట్రల్ లైటింగ్ త్వరలోనే మంజూరు అవుతుందని దానికోసం ప్రతిపాదనలు పంపామని మిగతా సమస్యలు పరిష్కారం కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు దాసరి మహేందర్, తుళ్లూరు నాగేశ్వరరావు, పి.సత్యనారాయణ, వెంకటేష్,ఎల్ నవీన్,ఎల్ వీరబాబు,రాము, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## గుమ్మడికాయ దొంగలు భుజాలు తడుముకున్నా చందంగా ఉంది కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరు

### ప్రజలకు ఉపాధి కల్పించమంటే రాజకీయం చేస్తున్నారు

### రమనక్కపేట బి ఆర్ స్ నాయకులు

వాయిస్ టుడే ములుగు జిల్లా బ్యూరో ఎ మంగపేట మే 04: మార్చి 28 నుండి నేటికీ 36 రోజులు కావస్తున్న గ్రామ సభలు జరుపడం లేదని, రమణక్కపేట గ్రామంలో ఉపాధి లేక ఎన్నో బీద కుటుంబాలు ఉపాధి కోసం ఎదురు చూస్తుంటే మేము మానవత దృక్పథంతో ప్రజలకు బాసటగా నిలబడి మా గ్రామ పంచాయతీకి వచ్చినటువంటి ఇసుక క్వారీలకు గ్రామ సభ జరిపించండి అని మేము కలెక్టర్ ను మేము డిమాండ్ చేస్తుంటే కాంగ్రెస్ నాయకులకు ఎందుకు ? కడుపు నొప్పి ఎందుకు కలుగుతుంది, కలెక్టర్ ఏమన్నా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తన లేక జిల్లా పాలన అధికారినా? ప్రజలకు తెలియాల్సి ఉంది, మేము ప్రజల కోసం కలెక్టర్ ను విమర్శిస్తే, దానిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ వాళ్లు కూడా కలెక్టర్ ను నిలదీసి అడిగి మంత్రిగారి చొరవతో గ్రామసభలు పెట్టించవలసింది పోయి, మా పైనే ప్రతి విమర్శలు చేస్తారా అదే మా గ్రామంలో ఉన్న ఇసుక క్వారీలకు సకాలంలో గ్రామ సభలు జరిగి ఉంటే గ్రామంలో నివసించే వారికి ఉపాధి కింద రోజుకి 1500/- రూపాయలనుండి 2500/- వరకు సంపాదన దొరికేది, కానీ ఇట్టి గ్రామసభలను కలెక్టర్ అడ్డుకోవడం ఏంటి అని మేము వివరణకోరితే మా పై విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదని రామనక్కపేట బి ఆర్ యెస్ నాయకులు అన్నారు.

## గన్నవరం దళితవాడలో త్రాగునీటి ఎద్దడి

(కృష్ణా జిల్లా ప్రతినిధి)గన్నవరం : గన్నవరం దళితవాడలో త్రాగునీటి సమస్య తో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దళితవాడలోని అంబేద్కర్ భవనం ఆవరణలో గ్రామ పంచాయితీ కి చెందిన వాటర్ ప్లాంట్ గత కొన్ని రోజుల క్రితం మరమ్మతులు గురి కావటంతో త్రగేందుకు నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని,..అంతేకాకుండా పంచాయతీ కుళాయిల ధ్వారా సక్రమంగా సకాలంలో నీరు రావటం లేదని మహిళలు వాపోతున్నారు. అసలే వేసవి కాలం కావటంతో నీటి సమస్య తో అవస్థలు పడుతున్నామని,కుళాయిల ధ్వారా నీటి కొరకు పడిగాపులు పడాల్సిన దుస్థితి ఏర్పడిందని సంబంధిత అధికారులు, పాలకులు స్పందించి త్రాగునీటి సమస్య ను వెంటనే పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## గన్నవరంలో..చినుకు పడితే చిత్తడే...

(కృష్ణా జిల్లా ప్రతినిధి)గన్నవరం పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా గన్నవరం లో పరిస్థితి నెలకొంది. ఒక ప్రక్క అంతర్జాతీయ విమానాశ్రయం, మరో ప్రక్క పారిశ్రామిక వాడలతో దినదినాభివృద్ధి చెందుతున్న గన్నవరం లో మౌళిక సౌకర్యాలు సక్రమంగా లేవనే వాదనలు వినిపిస్తున్నాయి. కొద్దిపాటి వర్షానికే డ్రైనేజీలు పొంగిపొర్లుతూ,వర్షపునీరు రోడ్లపైకి చేరి చెరువులను తలపిస్తున్నాయి.ఆదివారం ఉదయం కురిసిన కొద్దిపాటి వర్షానికే నీరు రోడ్లపైకి చేరి గన్నవరం పట్టణ ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. అంతేకాకుండా డ్రైనేజీల నీరు రోడ్లపైకి చేరడంతో నీరు కలుషితమవుతున్నాయని, దోమలు విజృంభించి రోగాల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.